
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 05, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు







## మినీ సరస్ ఫెయిర్ 20 25 ప్రారంభించిన కలెక్టర్ ఇలా త్రిపారి

### గ్రామీణ మహిళలు జాతీయస్థాయి వ్యాపారవేత్తలుగా ఎదగాలి కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 4

మార్కెటింగ్ కోసం అవసరమైన మద్దతు ఈనెల 8 వరకు సరస్ ప్రదర్శమంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన

2వ పేజీలో...






# కొత్తపంచాయతీలకూ.. ఎన్నికలు

**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)**

గ్రామపంచాయతీలకు ముందుగా ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపించడం లేదు. ప్రభుత్వము ఎంపీటీసీ ఎన్నికలు ముందుగా నిర్వహించి ఆ తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు పరిస్థితులు అవగతం అవుతున్నాయి. ప్రస్తుతం ఎంపీటీసీల పునర్విభజన కార్యక్రమం కొనసాగుతుంది. ఆయా జిల్లాల్లో ఎంపీటీసీల డీలిమిటేషన్ ఎలా చేయాలో ఎంత జనాభా ఉంటే ఒక ఎంపీటీసీ స్థానాన్ని ఖరారు చేయాలో ఆదేశాలు జారీ చేశారు.

2 లో..

## ముందుగా ఎంపీటీసీ ఎన్నికలకు సన్నాహాలు

- కొనసాగుతున్న ప్రాదేశికాల పునర్విభజన
- కుల గణన సర్వే, ఎస్సీ వర్గీకరణ నివేదికలను ఆమోదించిన కేబినెట్
- అసెంబ్లీలో నివేదికలపై జరిగిన చర్చ
- సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసిన ప్రభుత్వం
- ఈనెల 15లోగా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎంపీటీసీల డిలిమినేషన్ కొనసాగుతుంది. కొత్త మండలాలు ఏర్పడటం, గ్రామపంచాయతీలు సైతం ఏర్పాటు చేయడంతో డి లిమిటేషన్ చేయక తప్పడం లేదు. ఈ క్రమంలోనే ముందుగా ఎంపీటీసీల ఎన్నికలు జరిపించేందుకు ప్రభుత్వము సిద్ధమవుతున్నట్లు సమాచారం. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈనెల 15 లోపు ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని ముందుగా ఎంపీటీసీల ఎన్నికలు జరుగుతాయని ఆ తర్వాతే గ్రామపంచాయతీ ఎన్నికలు ఉంటాయని ఖమ్మం జిల్లాలో నిర్వహించిన పర్యటనలు ఆయన స్పష్టం చేశారు. దీంతో వివిధ రాజకీయ పార్టీల శ్రేణుల్లో చర్చ ప్రారంభమైంది. హాట్ టాపిక్ గా మారింది. ప్రాదేశికాలకు ముందుగా ఎన్నికలు నిర్వహించేందుకు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖలో రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తుంది. ఎంపీటీసీల స్థానాల పునర్విభజనకు ఆయా జిల్లాల నుండి నివేదికలను కూడా తెప్పించుకున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం, ఎన్నికల సంగం సన్నాహాలను చూస్తుంటే ముందుగా ప్రాదేశిక ఎన్నికలు జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.



# వైభవంగా రామలింగేశ్వరుని.. బ్రహ్మోత్సవాలు

### జనంతో కిక్కిరిసిపోతున్న చెర్వుగట్టు

### కళ్యాణానికి కదలి వస్తున్న అశేష భక్తజన సందోహం

నార్కట్‌పల్లి , ఫిబ్రవరి ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా , అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి.నేటి నుండి ఫిబ్రవరి 9 వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం వేద పండితులు అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షితావధాని, నీలకంఠ శివాచార్య, ఆలయ ప్రధానార్యకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మల

2 లో..

# ఎన్నికల ఏర్పాట్లు వేగవంతం

### రొటేషన్ పద్ధతులలోనే పంచాయతీ ఎన్నికలు...!

భువనగిరి ప్రభాతవార్త: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్‌లను అమలు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. గత ఏడాది కాలంగా గ్రామాలలో కొనసాగుతున్న ప్రత్యేక అధికారుల పాలనకు చరమ గీతం పడాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. సాధ్యమైనంత త్వరగా నొటిఫికేషన్ ఇచ్చేందుకు కసరత్తు చేయాలని ఎన్నికల కమిషన్‌ను ప్రభుత్వం



2 లో..

భౌతికంగా ఆదేశించినట్లు తెలుస్తుంది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహన కసరత్తును జిల్లాలో దాదాపు పూర్తి చేసారు. పోలింగ్ కేంద్రాల నిర్వహణకు కావల్సిన సామాగ్రిని కొనుగోలు చేయడంతో పాటు ఎన్నికల నిర్వహణకు కావల్సిన బ్యాలేట్ పేపర్లను సైతం ముద్రణ పూర్తి చేసారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 1740 గ్రామాలకు

# కొత్త పంచాయతీలకు ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి..)

ఎంపీటీసీ లతోపాటు జెడ్పిటిసి ఎన్నికల సైతం నిర్వహించేందుకు అడుగులు పడుతున్నాయి. ఇది ఇలా ఉండగా సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసేందుకు జస్టిస్ షమీం అక్బర్ అధ్యక్షతన ఏర్పాటైన ఏకసభ్య కమిషన్ ప్రక్రియ పూర్తి చేసింది. సోమవారం మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్ రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,సభ్యులు నివేదికను రాష్ట్ర మంత్రివర్గానికి నివేదించారు. అంతేకాకుండా సమగ్ర కుల గణన సర్వేకు సంబంధించి నివేదికలను కూడా రాష్ట్ర మంత్రివర్గానికి నివేదించిన అనంతరం చర్చించిఆమోదించారు. ఆ తర్వాత శాసనసభలో ఎస్సీ వర్గీకరణ, కుల గణన సర్వే అంశాలపై చర్చ చేశారు. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేశామని, కుల గణన సర్వే చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేశామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శాసనసభలో ప్రకటించారు. ఈ రెండు నివేదికలపై శాసనసభలో సుదీర్ఘ చర్చ జరిగింది. బీసీల రిజర్వేషన్లు కూడా 42 శాతానికి పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నారు. గత కొంతకాలంగా బీసీలు రిజర్వేషన్లు పెంచాలని స్థానిక సంస్థల్లో సముచిత ప్రాధాన్యత కల్పించాలని వివిధ పార్టీలలోని బీసీలు ఆందోళనలు ఐక్యంగా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బీసీల రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో పెంచి అమలు చేసే దిశగా ప్రభుత్వము అడుగులు వేస్తుంది. న్యాయపరమైన చిక్కులు లేకుండా సమస్యలు ఉత్పన్నం కాకుండా బీసీ జనాభా కు తగ్గట్టుగా రిజర్వేషన్లు కల్పించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఎంపీటీసీల పునర్విభజన పూర్తికాగానే వివరాలను మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రదర్శించనున్నారు. పార్టీ పరంగా మండల పరిషత్ ఎన్నికలు జరగనున్నాయి. పార్టీ పరమైన ఎన్నికలను ముందుగా నిర్వహించి ఎన్నికల్లో సత్తా చాటి ఆ తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికలపై దృష్టి సారించేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో నే ముందుగా ప్రాదేశిక ఎన్నికలు జరగనున్నాయి. ఇది ఇలా ఉండగా కొత్తగా ఏర్పాటైన గ్రామపంచాయతీలకు సైతం ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొత్తగా 42 గ్రామపంచాయతీలు ఏర్పాటు అయ్యాయి. నల్లగొండ జిల్లాలో 844 గ్రామ పంచాయతీలు ఉండగా కొత్తగా 24 ఏర్పాటయ్యాయి. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామ పంచాయతీలు ఉండగా కొత్తగా 11 ఏర్పాటయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీ ఉండగా కొత్తగా ఏడు గ్రామ పంచాయతీలు ఏర్పాటు అయ్యాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తంగా 1782 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ఓటర్ల జాబితాలను సిద్ధం చేశారు. పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటుతో వార్డు సభ్యుల సంఖ్య పెరుగుతుంది. కొందరికి రాజకీయ పదవులు దక్కనున్నాయి. రాజకీయ నిరుద్యోగం తీరనుంది. కొత్త గ్రామ పంచాయతీల పరిధిలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. పాత పంచాయతీల్లోని ఓట్ల జాబితాను తొలగించి కొత్త పంచాయతీల్లో జాబితాలను తయారు చేశారు. అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ప్రస్తుతము అభ్యంతరాల స్వీకరణ ప్రారంభమైంది. ఈనెల 7న తుది జాబితాను ప్రచురించి సిద్ధంగా ఉంచేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కొత్త పంచాయతీలకు కొత్త సారథులు రానున్నారు. ఇకపోతే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 71 మండలాలు ఉన్నాయి. 762 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. 71 జెడ్పిటిసి స్థానాలకు కూడా ఎన్నికలు సూర్యాపేట జిల్లాలో 23 జెడ్పిటిసిలు 235 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 31 జడ్పిటిసిలు 350 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 జెడ్పిటిసిలు 177 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. పునర్విభజనతో ఎంపీటీసీల స్థానాలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఏది ఏమైనప్పటికీ స్థానిక ఎన్నికల ఎన్నికల హడావుడి గ్రామాల్లో ప్రారంభమైంది. ముందుగా ఏ ఎన్నికలు జరిగినా వివిధ రాజకీయ పార్టీల శ్రేణులు పోటీకి సిద్ధంగా ఉన్నారు. గత కొంతకాలంగా పొలిటికల్ గ్రౌండ్ను సిద్ధం చేసుకున్నారు. వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే విషయంలో ఆయా పార్టీల శ్రేణులు ఎవరు ధీమాలో వారు ఉన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లను వేగవంతం

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. 2020లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ప్రస్తుతం కొనసాగుతున్న గుండాల మండలం జనగామ జిల్లాలో విలీనం అయింది. దీంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో 401 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. ప్రస్తుతం గుండాల మండలం యాదాద్రి జిల్లాలో కొనసాగుతుండడంతో గ్రామపంచాయతీల సంఖ్య 421కి చేరింది. ఇటీవల మరో 7 గ్రామపంచాయతీలను గుర్తిస్తూ నోటిఫికేషన్ జారీ కావడంతో ఆలేరు మండలం బైరన్ నగర్, సాయిగూడెం, మోటకొండూరు మండలం ఆబిద నగర్, పెద్ద బావి, తుర్కపల్లి మండలం గుజ్జవాని కుంట తండా, ఇందిరానగర్, బొమ్మలరామారం మండలంలోని కాజీపేటలను నూతన గ్రామపంచాయతీ ఆవిర్భవం కావడంతో జిల్లాలో 428 గ్రామపంచాయతీలకు, 3712 వార్డులకు ఎన్నికలు పూర్తి చేసేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసారు. ఇది ఇలా ఉండగా 1995 మే 30 తరువాత ఇద్దరు పిల్లలు కంటే ఎక్కువ సంతనం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు ప్రభుత్వం నిర్ణయించడంతో ఆశావదులు తీవ్ర నిరుత్సాహానికి లోనయ్యారు. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లే కొనసాగుతాయని భావిస్తున్న ఆశావదీలకు పిడుగుపాటు వంటి వార్త ఎదురుకనుంది. రొటేషన్ పద్దతిలో ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలంటూ ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. కాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 2020 సంవత్సరంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనరల్ క్యాటగిరికి 91, జనరల్ మహిళ క్యాటగిరికి 89, ఎస్సీ జనరల్ క్యాటగిరీకి 24, ఎస్సీ మహిళ 23, ఎస్సీ జనరల్ క్యాటగిరికి 31, ఎస్సీ మహిళ క్యాటగిరికి 31, బీసీ జనరల్ క్యాటగిరికి 56, బీసీ మహిళ క్యాటగిరికి 55 గ్రామపంచాయతీల చొప్పున రిజర్వేషన్‌లను అమలు చేసారు. అదే ప్రస్తుతం యాదాద్రి జిల్లాలో విలీనం అయిన గుండాల మండలంలో జనరల్ క్యాటగిరికి 5, జనరల్ మహిళ క్యాటగిరికి 5, ఎస్టీ జనరల్‌కు 2, ఎస్ట్ మహిళ క్యాటగిరికి 2, బీసీ జనరల్ క్యాటగిరికి 3, బీసీ మహిళ క్యాటగిరికి 3 స్థానాల చొప్పున గ్రామపంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్‌లను అమలు చేసారు. ఎస్సీ క్యాటగిరికి 15 శాతం, ఎస్టీ క్యాటగిరికి 7 శాతం, బీసీ క్యాటగిరికి 28 శాతం రిజర్వేషన్‌లను గతంలో అమలు చేసారు. జనాభా ప్రతిపతకం మీద ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లను అమలు చేస్తుండగా బీసీ రిజర్వేషన్‌లను మత్రం ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా అమలు చేస్తూ వస్తున్నారు. ప్రస్తుతం ఇదే విధానాన్ని అమలు చేసేందుకు జిల్లా అధికారులు 2011 జనాభా లెక్కలనే ప్రమాణికంగా తీసుకుంటూ అధికారులు కసరత్తులు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 29,75,286 మంది ఓటర్లు ఉండగా అందులో 14,63,142 మంది పురుషులు, 15,11,939 మంది స్త్రీలు ఓటు హక్కు వినియోగించుకొనున్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేయడంతో పాటు రోటేషన్‌వైపు రిజర్వేషన్‌లను అమలు చేసేందుకు కసరత్తు జరుగుతుండడంతో ఆశా వాదుల ఆశాలు తలకిందులు కనున్నాయి. ప్రస్తుతం గుండాల మండలంలోని తుర్కలశాపురం, మరిపెడిగ, కమ్మయిపల్లి, అనంతరం గ్రామాలకు ఎస్సీ క్యాటగిరికి రిజర్వేషన్ వర్తించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# వైభవంగా రామలింగేశ్వరుని బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి..)



మంత్రోచ్చరణల మధ్య శైవాగమ పండితులచే శాస్త్రోక్తంగా బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది. నల్లగొండ జిల్లా డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు,దేవాదాయ శాఖ భాస్కర్, ఫెస్టివల్ ఆఫీసర్ కృష్ణ,ఆలయ కార్యనిర్వహణా ధికారి ఎస.నవీన్ మరియు అధికారులు ఉత్సవ ప్రారంభ పూజలలో పాల్గొన్నారు.స్వామి వారి మహామండపంలో గణపతి పూజాకార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి.అనంతరం స్వామి వారి గర్భాలయంలో ముఖ్యఅతిధులతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలను,వేదాశీస్సులను అందించారు.

**ఉత్సవాలలో భాగంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమాలు :**

ఉదయం – వేదమంత్రోచ్ఛరణ, యాగశాల ప్రదక్షిణ, గణపతి పూజ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, పుణ్యాహవాచనము, పంచగవ్య ప్రాశన,ప్రోక్షణ,ప్రాశన, ఋత్విక్‌వరణ దీక్షాధారణ, అఖండస్థాపన, త్రిశూల పూజ,నీరాజన మంత్రపుష్పము,తీర్థప్రసాద వినియోగములు,సాయంకాలం – మృత్సం గ్రహణ, అంకురార్పణ, ప్రధాన కలశారాధన, మదనాగ్నిచే అగ్ని ప్రతిష్ఠాపన, ఆవరణ హోమ ము, మూలమంత్ర హోమములు, ధ్వజారోహణ, శాలాబలిహరణ,నీరాజన మంత్రపుష్పములు. ఉత్సవాలలో మూల ఘట్టమైన శ్రీశ్రీ పార్వతీ జడలరామలింగేశ్వర స్వామి,అమ్మవార్ల కళ్యాణమహోత్సవం మంగళవారం రాత్రి (తెల్లవారితే బుధవారం ఉదయం 4గంటలకు ) స్వామి అమ్మవార్ల కళ్యాణం వైభవంగా జరుగుతున్నందున జిల్లా నలు మూలలనుండే కాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాలనుండి అశేష భక్త కోటి తరలివస్తూ గట్టుపై ఎంతో కోలాహల వాతావరణం నెలకొన్నది. కార్యక్రమాలలో ఆలయ అధికారులు, గ్రామ స్థులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కళ్యాణ వైశిష్ట్యం:**

రథసప్తమి రోజున పరమేశ్వరుని కళ్యాణోత్సవం జరిగే ఏకైక శైవ క్షేత్రం చెర్వుగట్టు.రథసప్తమి సూర్యనారాయణునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు, తిరుమలలో ప్రత్యేక వాహనాలపై వేంకటేశ్వరుడు దర్శనమిస్తాడు, అంతే కాకుండా వివిధ వైష్ణవాలయాల్లో కూడా స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవాలు నిర్వహిస్తారు.కానీ పరమేశ్వరునికి, పార్వతీ మాతకు కళ్యాణోత్సవం నిర్వహించే ఏకైక క్షేత్రం చెర్వుగట్టు కావడంతో ఇక్కడ జరుగుతున్న కళ్యాణ మహోత్సవానికి అశేషంగా భక్తులు తరలిరావడం ప్రత్యేకం.రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా ఇతర ప్రాంతాలనుండి కూడా వచ్చే భక్తుల సౌకర్యార్థం జిల్లా యంత్రాంగం భద్రత, త్రాగు నీటి సౌకర్యం, పార్కింగ్, సానిటేషన్,క్యూలైన్లు వంటి అన్ని సదుపాయాలను కల్పించారు.,భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి సంయమనంతో ఉత్సవాలలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ కార్యనిర్వహణ అధికారి మరియు అధికారులు కోరారు. రాత్రికి (తెల్లవారితే బుధవారం ఉదయం 4 గం.లకు ) స్వామి వారి కళ్యాణోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వహణఅధికారి ఎస్.నవీన్ తెలిపారు. రథసప్తమి (సూర్య జయంతి) సందర్భంగా సూర్యభగవానుని ఆరాధన, ప్రత్యేక పూజలు, ఆదిత్యహృదయం పారాయణం, సూర్యనమస్కారాలను ఆచరించారు.బ్రహ్మోత్సవాలకు తరలివస్తున్న భక్తులకు స్వాగతంవార్పిక బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం వారు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అనేక ఏర్పాట్లు చేస్తున్నారు.ఇప్పటికే స్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ప్రచార రథం అనేక గ్రామాలలో మరియు ఇతర జిల్లాలో కూడా ప్రచారం నిర్వహిస్తుండగా ముఖ్య ప్రదేశాలలో ప్రత్యేక ఆర్చీలు, పోస్టర్లు మరియు ఫ్లెక్సీలతో స్వామి వారి బ్రహ్మోత్సవాలకు తగిన ప్రచారం నిర్వహిస్తున్నట్లు దేవాలయ కార్యనిర్వ హణాధికారి ఎస్.నవీన్ తెలిపారు.అశేషంగా తరలి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని మౌళిక వసతులను, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ఏర్పడకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకున్నట్లుగా ఆయన వివరించారు. దేవస్థానానికి వచ్చే భక్తుల కొరకు దేవాలయం ఆధ్వర్యంలో నిత్యాన్నదాన కార్యక్రమం ఉన్నం దున భక్తులు అన్నదానానికి విరాళాలు అందించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

**ఉత్సవాలలో నేడు:-**

తెల్లవారుఝామున స్వామిఅమ్మవార్ల దివ్య భవ్య కళ్యాణోత్సవం, గవ్యాంత మార్జనలు, పంచగవ్యం, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, అన్నాభిషేకము, వమానివేదన, నీరాజన మంత్రపుష్పము,గవ్యాంత పూజలు, బలిహరణ, దీక్షాహక్షమములు,నీరాజన మంత్రపుష్పములు.

# మినీ సరస్ ఫెయిర్ 20 25 ప్రారంభించిన కలెక్టర్ ఇలా త్రిపాటి

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామీణ స్వయం సహయ మహిళా సంఘాలు తయారుచేసిన చేనేత హస్తకళల ఆహార ఉత్పత్తుల ప్రదర్శన మినీ సరస్ ఫెయిర్ 20 25 ప్రారంభించారు గ్రామీణ స్వయం సహయ సంఘాల మహిళలు జాతీయ స్థాయి వ్యాపార వేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల నుంచి అవసరమైన మద్దతు కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. అనంతర గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో తొలిసారి నల్గొండ లో ఉమ్మడి నల్గొండ జిల్లా మహిళా సంఘాల కోసం సరస్ ఏర్పాటు చేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తుల్ని సోషల్ మీడియా, అమెజాన్ లాంటి ఆన్ లైన్ మార్కెట్ లో కూడా మార్కెటింగ్ చేయాలని సూచించారు. చిన్న స్థాయిలో ప్రారంభమైన అనేక సంస్థలు ఆ తర్వాత నాణ్యత, మార్కెటింగ్ తో పెద్ద కార్పొరేట్ కంపెనీలుగా ఎదిగాయని జిల్లా కలెక్టర్ ఉదాహరణలతో తెలియజేశారు. కార్యక్రమంలో పేదరిక నిర్మూలన సంస్థ డైరెక్టర్ శి.జా. కాన్సన్ మాట్లాడుతూ తెలంగాణలో నల్గొండ జిల్లా గ్రామీణ మహిళా సంఘాలు అభివృద్ధిలో ముందు ఉన్నాయని కొనియాడారు. రాష్ట్ర స్థాయిలో మాత్రమే నిర్వహించే సరస్ ప్రదర్శనను తొలిసారి నల్గొండ లో ఏర్పాటు చేయడం పట్ల ఆయన జిల్లా అధికారులను అభినందించారు. కార్యక్రమంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సహయ సంచాలకులు జి. కోటేశ్వర రావు, జిల్లా అటవీ అధికారి రాజశేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణ వేణి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి ఎన్.పద్మ, పరిశ్రమల శాఖ జీఎం వి.కోటేశ్వర రావు, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు పాల్గొ న్నారు. గ్రామీణ మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన ఈ నెల 8 వ తేదీ(శని వారం) వరకు నల్గొండ పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపంలో కొనసాగు తుందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 9.30 నుంచి రాత్రి 9.30 వరకు ప్రదర్శన ఉంటుందని వెల్లడించారు. వందకు పైగా స్టాల్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి రోజూ సాయంత్రం సందర్శకుల కోసం కళా ప్రదర్శనలు ఉంటాయని వెల్లడించారు.

## ఘనంగా స్వపరి పాలన దినోత్సవం

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4:



హాలియా మున్సిపాలిటీలోని లక్ష ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు నాయకులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా తమ తమ పాత్రలను పోషించి అలరించారు. ఇందులో భాగంగా భారత రాష్ట్రపతిగా హేమలత, ప్రధానమంత్రిగా రాజరాజేశ్వరి , రాష్ట్ర గవర్నర్ గా నందిని, విద్యాశాఖ మంత్రిగా గౌతమి, ఆర్డీఓగా అలేఖ్య, కలెక్టర్ గా కీర్తి, ఐపీఎస్ గా అభిలాష్, ఎమ్మెల్యేగా పూజ, విద్యాశాఖ అధికారిగా హన్సిక, పాఠశాల డైరెక్టర్లుగా డింపు, యశస్విని, పాఠశాల చైర్మన్ గా అనూష, ప్రిన్సిపాల్ గా దీపిక, మరి కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, డైరెక్టర్లు ఎన్. సతీష్, ఎన్.విజయభాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను కలిసిన ముదిగొండ వెంకటేశ్వర్లు

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4:



పద్మశ్రీ అవార్డు గ్రహీత, సామాజిక ఉద్యమాల పితామహుడు మందకృష్ణ మాదిగను ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు ముదిగొండ వెంకటేశ్వర్లు మంగళవారం ఎస్సీ ఎస్టీ కమిషన్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగకు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఈనెల 7వ తేదీన జరిగే లక్షల డబ్బులు , వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ మాదిగలకు పిలుపునిచ్చారు.

## సిల్వర్ మెడల్ సాధించిన హెడ్ కానిస్టేబుల్

నిడమనూరు ప్రభాతవార్త ఫిబ్రవరి4



కరీంనగర్ లో జరిగినటువంటి మూడవ తెలంగాణ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ నందు రాష్ట్రస్థాయిలో బ్యాడ్మింటన్ ( క్రీడా ) ఆట నందు సిల్వర్ మెడల్ సాధించిన నాగార్జునసాగర్ సర్కిల్లోని తిరుమలగిరి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ షేక్ అలీ అహ్మద్ ను సిల్వర్ మెడల్ సాధించినందుకు మంగళవారం నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించడం జరిగింది. నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బీసన్న అభినందించారు. జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నిడమనూరు కోర్టులో లైజన్ ఆఫీసర్ పనిచేస్తున్నారు. కోర్టు సూపరింటెంట్ శర్మ, ఏ జి పి బార్ అసోసియేషన్ కార్యదర్శి ఉన్నం చిన్న వీరయ్య, పొదిల శ్రీనివాస్, బొల్లం శ్రీనివాస్, వినోద్, వెంకన్న, శ్రీనివాస్ యాదవ్, స్వర్ణలత కోర్టు సిబ్బంది తదితరులు అభినందించారు.

## ఓటర్ల జాబితా సవరణపై సమావేశం

నాంపల్లి,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ ఓటర్లకు సంబంధించి నూతనంగా చేర్పులు జరిగిన ఓట్ల జాబితాలో మార్పుల గురించి పొలిటికల్ పార్టీల అధ్యక్షులతో బుధవారం 12:30కి ఎంపిడివో కార్యాలయంలో సమావేశం ఉన్నట్లు ఎంపిడివో ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి వివిధ పార్టీల నాయకులు పాల్గొనాలని తెలిపారు.

## నెట్ బాల్ లో ఇండియన్ ఒలంపిక్స్ కి ఎంపికైన నాగార్జునసాగర్ యువకులు

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 4** నెట్ బాల్ 38వ నేషనల్ గేమ్స్ ( ఇండియన్ ఒలంపిక్స్ )కి సంయుత్ నాయుడు, ధనుష్ వెంకట్ నాయక్ ఎంపిక అయ్యారు . వీరు రెండు వారాలుగా మహబూబ్ నగర్ లో గల ఇండోర్ స్టేడియంలో జరిగిన క్యాంపులో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి ఇండియన్ ఒలంపిక్స్ కు ఎంపిక అయ్యారు వీరు ఈ నెల 6 తారీకు నుంచి 15 తారీకు వరకు ఉత్తరాఖండ్ లో జరిగే నేషనల్ గేమ్స్ ( ఇండియన్ ఒలంపిక్స్ )కి వెళ్ళనున్నారు . అని నెట్ బాల్ ఉమ్మడి నల్లగొండ జిల్లా జనరల్ సెక్రెటరీ జై కిరణ్ కుమార్ గారు తెలిపారు.



## ఫిబ్రవరి 7న బుద్ధవనంలో త్రిపిటక పఠనోత్సవం

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 4**హైదరాబాద్, నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం వద్ద దక్షిణ భారతదేశం లోనే తొలిసారిగా మహాబోధి సొసైటీ సికింద్రాబాదు మరియు అంతర్జాతీయ త్రిపిటక సంగాయన మండలి సంయుక్తంగా, ఫిబ్రవరి 7 శుక్రవారం నాడు త్రిపిటక పఠనం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. బౌద్ధ ధార్మిక, సాంస్కృతిక, సాంప్రదాయాలను, పరి రక్షించి, కొనసాగించాలన్న ఉద్దేశంతో, 108 మంది బౌద్ధ భిక్షువులతో, నిర్వహించే ఈ పఠన కార్యక్రమానికి తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోని బుద్ధవనం సహకారాన్ని అంది స్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు కూడా భాగస్వాములై బుద్ధవనాన్ని వినే అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమం గురించి మరిన్ని వివరాల కోసం చేతన్‌కుమార్, మహాబోధి విహార, 72070 72510 మొబైల్ నెంబర్‌లో సంప్రదించవచ్చని వారు ఒక ప్రకటనలో తెలిపారు.



## వరి పైర్లకు అగ్గి తెగులు

నడిగూడెం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

మండలంలో వివిధ గ్రామాలలో సాగుచేసిన వరి పైర్లకు అగ్గి తెగులు సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆయకట్టు, ఆయకట్టు లేని గ్రామాలైన నడిగూడెం, బృందావనపురం, రామాపురం, సిరిపురం, వల్లపురం, రామచంద్రాపురం, రత్నవరం తదితర గ్రామాలలో యాసంగి వరి పైర్లకు అగ్గి తెగులు సోకింది. వాతావరణం లో మార్పు కారణంగా తెగుళ్ల సోకినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఉష్ణోగ్రతలు పగటిపూట పెరిగాయి. రాత్రి వేళల్లో వాతావరణము చల్లగా ఉంటుంది. దీంతో అగ్గి తెగులు సోకిందని నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులు పేర్కొన్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి వరి సాగు చేయగా ఒక్కసారిగా వాతావరణంలో మార్పు వచ్చి తెగులు సోకడంతో రైతులకు పాలు పోనీ పరిస్థితి నెలకొంది. అధికారులు క్షేత్ర పర్యటన చేస్తూ రైతులకు సూచనలు సలహాలు ఇస్తున్నారు. ఏ ఏ మందులు పిచికారి చేయాలో వివరిస్తున్నారు. రైతులు అగ్గి తెగులు నివారణ పై దృష్టి సారించారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అసెంబ్లీలో తీర్మానం హర్షనీయం

మునగాల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీ తీర్మానంలో ప్రవేశ పెట్టడం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు చింతకాయల నాగరాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగణన నివేదికను అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేయడం హర్షనీయమని తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సబ్ కమిటీ చైర్మన్ ఉత్తంకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కులగనన నివేదిక రాజ్యాంగ సవరణ జరగకపోతే కాంగ్రెస్ పార్టీ పరంగా స్థానిక సంస్థలలో 42 రిజర్వేషన్లు కేటాయిస్తామని ముఖ్య మంత్రి చెప్పడం హర్షనీయమని అన్నారు.ఈ రాజ్యాంగ సవరణను కేంద్ర ప్రభుత్వం ఆమోదించి బీసీలకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## నేరాలు-దారుణాలు

## అనుమానస్పద స్థితిలో ఉరి వేసుకొని వ్యక్తి మృతి

దేవరకొండ, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:





అనుమానస్పద స్థితిలో ఓ వ్యక్తి ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన మంగళవారం పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ పట్టణానికి చెందిన ఉప్పునూతల వెంకటేష్ (30) తాటికోల్ రోడ్డు భాగ్యలక్ష్మి నగర్ లో ఉన్న కిడ్డీ స్కూల్ వెనుక చెట్ల పొదలలో ఉరి వేసుకుని శవమై ఉండడంతో స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అతని వద్ద ఉన్న ఆనవాల ప్రకారం వ్యక్తిని గుర్తించినట్లు సమాచారం. కాగా మృతుని తమ్ముడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరసింహులు తెలిపారు. అతడే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడా, గుర్తుతెలియని వ్యక్తులు చంపేసి ఉరి వేశారా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తాడిచెట్టు పై నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు..

నూతనకల్.. ఫిబ్రవరి 4 ప్రభాత వార్త..

తాటి చెట్టు పై నుండి పడి గీతా కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గుండగాని రాఘవులు రోజువారి పనిలో భాగంగా ఉదయం తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారి క్రింద పడడంతో తీవ్ర గాయాలు కాగా.చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించినట్లు వారు తెలిపారు.

## కడారి ముసలమ్మ మృతి బాధాకరం

బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



మండలంలోని పడమటిపల్లి గ్రామానికి చెందిన కడారి ముసలమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం ఆమె స్వగ్రామంలో మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట శిశిదీ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, రేటినేని ముత్యపు రావు, కొండమల్లేపల్లి యువజన విభాగం మండల అధ్యక్షుడు రమావత్ తులసిరామ్, పాత్లవత్ దస్రు నాయక్ ,గోలి గిరి, యాదయ్య, దేవేందర్, నర్సింహా, పర్వతాలు, తదితరులున్నారు.

# బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

పొనుగోటి రంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సూర్యాపేట



**అనంతగిరి ఫిబ్రవరి 04 ప్రభాత వార్త :** రాష్ట్రంలో సగానికి పైగా ఉన్న బిసిలను తప్పుడు లెక్కలు చూపి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని, ప్రభుత్వ నివేదిక తప్పుల తడక అని జాతీయ బిసి సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగా అన్నారు. మీడియా సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన వివరాలు వెల్లడించగా అది సమగ్ర కుల గణన తప్పుల తడకగా వుందని ఉన్నారు. 1931 లెక్కల ప్రకారం దేశంలో 52 శాతం బిసిలు ఉన్నారని, అలాంటిది నేడు బిసిలు 70 శాతం వుంటారని చెప్పారు. ఎన్నికల్లో లబ్ది పొందడం కోసం బిసిలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అస్త వ్యస్తంగా బిసి కులగణన నిర్వహించిందని అన్నారు. చాలా మంది నాయకుల ఇండ్లలోకి సర్వే అధికారులు వెళ్లి సర్వే నిర్వహించలేదని, చాలా చోట్ల సర్వే నిర్వహిం చకున్న చేసినట్టు చూపారని అన్నారు. తెలంగాణలో నివసిస్తున్న ఇతర రాష్ట్రాల వాళ్ళు, అగ్రవర్ణాలు బిసి కుల గణనకు సహకరించలేదని అన్నారు. అంతేకాక అగ్రవర్ణాలు సర్వే సిబ్బందిని ఇబ్బందులకు గురి చేశారని ఆయన ఆరోపిం చారు. బిసిలు ఈ రాష్ట్రంలో 60 శాతముకు పైగా వున్నారని గుర్తు చేశారు. అలాగే ప్రత్యే కంగా మైనారిటీ రిజర్వేషన్లు వుండాలని, వారిని బిసి ముస్లింలుగా గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం బిసి రిజర్వేషన్లకు గండి కొడుతున్నా రన్నారు. ఇప్పుడు ఇస్తున్నటువంటి బిసి జనాభా లెక్కల్లో కులగణలో బిసి జనాభా లెక్కలతో పాటు ముస్లిం బిసిలు అని చెప్పి ఏదైతే ఒక పదం వాడారో అది తప్పు అని, బిసి ముస్లిం లు అనే పదాన్ని వెంటనే ప్రభుత్వం ఉప సంహరించుకోవాలన్నారు. ఈ విషయంపై బిసి సంక్షేమ సంఘం తరపున బిసి కమీషన్ ను కలుస్తామన్నారు. బిసి కుల గణనలో రాష్ట్ర ప్రభుత్వం బిసిలను పూర్తిగా విస్మరిస్తున్నదన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, డిమాండ్.

## బడ్జెట్ పై కాంగ్రెస్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

నడిగూడెం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వికసిత్ భారత్ బడ్జెట్ పేద, మధ్యతరగతి ప్రజలు మెచ్చిన బడ్జెట్ అని బీజేపీ మండల అధ్యక్షులు వీరబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు హాస్యా స్పదంగా ఉన్నాయని ఆయన ఏద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం లో అధికారం లోకి వచ్చి 14 నెలలు అవుతున్న ఎన్నికలలో ఇచ్చిన హామీలు, సంక్షేమ పథకాలు ప్రజలకు అందించకుండా కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఆయన అన్నారు. ఈ సమావేశం లో యువ నాయకులు రౌతు కళ్యాణ్, మండల నాయకులు పాపయ్య, బిక్షం రెడ్డి, బూతు అధ్యక్షులు మహేష్, వీరబాబు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## భీమా రంగంలో విదేశీ పెట్టుబడుల ప్రతిపాదనలను విరమించుకోవాలి

కోదాడ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:




కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ లో భీమా రంగంలో విదేశీ పెట్టుబడులను 100 శాతానికి పెంచే ప్రతిపాదికను వెంటనే విరమించు కోవాలని ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు మంగళవారం పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఇన్సూరెన్స్ చట్ట సవరణలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకొని, భారతదేశ బీమా మార్కెట్ పై విదేశీ కంపెనీల పెత్తనం ఉండకూడదని డిమాండ్ చేశారు. భీమా ప్రీమియంపై జిఎస్టి ఎత్తివేయాలని, ప్రజా వ్యతిరేక కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు విజయ శంకర్, బి కన్నయ్య, శ్రీనివాస్, సువర్ణ రాణి, కరుణ, రవికుమార్, సందీప్, శ్రీనివాస్, శివ, ఉపేందర్, హుస్సేన్ బి తదితరులు పాల్గొన్నారు.

## కలకోవలో ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

**మునగాల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** మండలపరిధిలోని కలకోవ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు: గద్దల అశోక్ మాదిగ, ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా కొత్తపల్లి అంజయ్యమాదిగ, హాజరై మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన కమిటీవారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తూ ఎమ్మార్పీఎస్ పిలుపు మేరకు హాజరై ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. కలకోవ గ్రామశాఖ అధ్యక్షులుగా పాతకోట్ల బాలయ్య, గౌరవ సలహా దారులుగా: కుడుముల వీరయ్య పెద్దమాదిగ, సిర్రా శ్రీను, కుడుముల బిక్షం, ఉపాధ్యక్షులుగా:సిరా శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా: మునగలేటి నవీన్, ఉపాధ్యక్షులుగా: మంద రాజేష్, గద్దల శ్రీకాంత్, కార్యదర్శిగా: మునగలేటి నాగేష్, సహాయ కార్యదర్శిగా పడిసిరి నరసింహా రావు, సంయుక్త కార్యదర్శిగా ఉప్పరి సందీప్, కార్యదర్శిగా సిర్ర వెంక టేశ్వర్లు, కోశాధికారిగా పాతకోట్ల విక్రమ్, లనుఎన్నుకున్నారు, ఈ కార్య క్రమంలో, సిర్ర అంజి, బొడ్డుపల్లి మైసయ్య, సోమపంగు రాములు, పాతకోట్ల నరేష్, బచ్చలకూరి సత్యం, పాతకోట్ల లక్ష్మీనారాయణ, మునగలేటి వెంకటేష, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా ఎమ్మార్పీఎస్ నాయకులు అరెస్టు

చిలుకూరు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



చిలుకూరు మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులను మరియు కార్య కర్తలను మంగళవారం చిలుకూరు పోలీసులు ముందస్తుగా అరెస్టు అరెస్టు చేశారు మన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7వ తారీఖున లక్ష డబ్బులు వేల గొంతుల కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా మండల ఎమ్మార్పీఎస్ నాయ కులను అరెస్టు చేయడం జరిగింది అరెస్టు అయిన వారిలో ఎమ్మార్పీ ఎస్ మండల అధ్యక్షులు మల్లెపంగు సూరిబాబు మాదిగ ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు సిద్దుల శ్రీను మాదిగ గుండెపంగు వెంకట కృష్ణ మాదిగ మల్లెపువ్వు మహేష్ మాదిగ ఉరోల్లపూడి అశోక్ మాదిగ తదితరులున్నారు

## తెలంగాణపై కేంద్రం వివక్ష

నడిగూడెం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులు కేంద్ర ప్రభుత్వము వివక్ష చూపిందని, నిధులు కేటాయించకుండా అన్యాయం చేసిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వము ప్రతిసారి తెలంగాణకు బడ్జెట్ కేటాయించడంలో మొండి చేయి చూపుతుందన్నారు. బిజెపి అధికారం ఉన్న రాష్ట్రాలకు సరిపడా బడ్జెట్ కేటాయిస్తూ అధికారంలో లేని రాష్ట్రాలను విస్మరిస్తుందన్నారు. ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు విఫలమైందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సహకరించాల్సిన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయటం సరైనది కాదన్నారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా బడ్జెట్ కేటాయింపు విషయంలో విఫల మయ్యారన్నారు.




## లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమం జరిపి తీరుతాం

నడిగూడెం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

హైదరాబాద్ లో జరగబోయే లక్ష డప్పులువేల గొంతుల కార్యక్రమాని ఎవరు ఆపలేరని మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ కోదాడ నియోజకవర్గం కోశాధికారి మందుల రాంబాబు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రం లో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహిత మంద కృష్ణన్న తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుంటి సాకులు చూపిస్తూ పోలీస్ శాఖ నుండి అనుమతులు రాకుండా అడ్డు పడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో అసాంఘీక శక్తులు చేరి విధ్వంసం సృష్టించే అవకాశం, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని పోలీస్ అధికారులు చేత చెప్పించడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమం ఎవరిపై యుద్ధం కాదని ఎస్సి వర్గీకరణ న్యాయబద్ధమైనదని, మాదిగ ల ఆకాంక్ష ను ప్రపంచానికి తెలియజేయడం కోసమే జరుగుతుందన్నారు. 7 న జరిగే కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుపడితే కాంగ్రెస్ ప్రభుత్వ కూల్చడానికి మాదిగలే ముందు నడుస్తారని ఆయన హెచ్చరించారు.

## సమస్యల పరిష్కారానికి కృషి



**నడిగూడెం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నడిగూడెం మండలం రత్నవరం గ్రామ ఎమ్మార్పీఎస్ కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. నడిగూడెం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మొలుగూరి సైదులు మాదిగ ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు మిట్ట గనుపుల మోసే ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకోవడం జరిగింది . గ్రామ శాఖ అధ్యక్షులుగా మొ లుగురి నరసింహా రావు ఉపాధ్యక్షులుగా ఇవాళ పంగు సైదిబాబు ప్రధాన కార్యదర్శి కలకొండ సాల్మాన్ కోశాధికారులుగా కలకొండ నాగరాజు కార్యదర్శిగా కాంపాటి ప్రతాప్ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మొలుగురి సైదులు మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

## ప్రజలు క్యాన్సర్ పై భయాందోళన వీడాలి

**మునగాల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** ప్రజలు క్యాన్సర్ పై భయాందోళన విడాలని జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ చంద్రశేఖర్ రేపాల డాక్టర్ వినయ్ కుమార్ అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల లో ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన సమా వేశంలో వారు మాట్లాడుతూ గుట్కా పాన్ పరాగ్ పొగాకు సంబంధించిన పదార్థాలు తింటే క్యాన్సర్ వస్తుందని తెలిపారు. అలాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. అప్రమత్తతో వ్యాధులు దూరం నేటి అధునాతన విజ్ఞానంతో ఎంతటి మొండి వ్యాధులకైన పరిష్కారం మార్గం ఉందన్నారు. ప్రజలు వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండా లన్నారు. గ్రామీణ వైద్యులు ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఫిబ్రవరి 10వ తారీఖు నాడు నులి పురుగుల నివారణ దినోత్సవం ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలకు స్కూళ్లలో అంగన్వాడీ కేంద్రాలలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మాత్రల పంపిణీ జరుగుతుందని అందరూ తల్లి దండ్రులు సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి భాస్కర్ రాజు ఎన్సిడి కోఆర్డినేటర్ సాంబశివరావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లింగారెడ్డి ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది ఆశాలు పాల్గొన్నారు.



# రాక్ వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### బీఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్

*బీబీనగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:*

విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే (వసంత పంచమి) పేరుతో అక్రమంగా అడ్మిషన్లు నడుపుతున్న రాక్ వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్ డిమాండ్ చేశారు. మండల విద్యాధికారి సురేష్ రెడ్డికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జక్కినగేష్ మాట్లాడుతూ రాఘవపురం గ్రామ శివారులో ఉన్న రాక్ వుడ్ ఇంటర్ నేషనల్ స్కూల్ యాజమాన్యం విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అనేక రకాల అడ్మిషన్లు పేర్లతో విద్యార్థుల నుంచి వేల ఫీజులు చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలోని ప్రైవేటు స్కూళ్లలో విద్యార్థులకు సరైన మౌలిక వసతులు కల్పించకుండా ఫీజులు మాత్రం వేలకు వేలు వసూలు చేస్తున్న యాజమాన్యాలు సరైన మౌలిక వసతులు, నీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించడంలో శ్రద్ధ చూపడం లేదని అన్నారు. పాఠశాలలో ఫైర్ సేఫ్టీ. ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. సెలవు రోజుల్లో సైతం పాఠశాలను కొనసాగిస్తూ విద్యార్థుల మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నరని పేర్కొన్నారు.



జిల్లాలో ఇప్పటికే పాఠశాలల్లో విద్య చట్టాన్ని ఉల్లంఘిస్తూ విద్యార్థుల నుండి వేల రూపాయలను వసూలు చేస్తూ విద్యార్థులకు తల్లిదండ్రులకు అనేక ఇబ్బందులు గురిచేస్తున్నారని అన్నారు. రాక్ వుడ్ 202425 విద్యా సంవత్సరం పూర్తి కాకముందే విద్యార్థుల నుండి అనేక అడ్మిషన్ల పేరుతో అడ్మిషన్లు ప్రారంభించారని వారు విమర్శించారు. రాక్ వుడ్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోని ఆ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి మున్న, మండల అధ్యక్షులు పశ్చిమట్ల వంశి గౌడ్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థి పాఠశాల విద్యార్థులకు వైట్ స్పోర్ట్స్ డేస్ ల అందజేత

*వలిగొండ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :*

స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి రావుల పాండరి నెత్ర తన వంతు సహాయంగా తను చదివిన పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రైవేటు పాఠశాల విద్యార్థుల లాగా మంచి డ్రెస్సులు అందజేయాలని సదుద్దేశంతో వైట్ స్పోర్ట్స్ డ్రెస్సు లను అందజేశారు. మంగళవారం ప్రధానోపాధ్యాయులు ఆలకుంట్ల శ్రీనివాస్ ఏర్పాటుచేసిన దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ఎంఈఓ సుంకోజు భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని దుస్తులను పంపిణీ చేసి మాట్లాడుతూ మన ఊరి పాఠశాల అభివృద్ధికి అందర్నీ సంప్రదించి సహకరించే విధంగా కృషి చేయాలని



సూచించారు. దుస్తులను అందించిన పాండరీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గులామ్ జిలాని స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు మునగపాటి వరమ్మ, మామిడి కవిత, ప్రశాంతి, ఉషశ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గోవిందమ్మ, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు

# రామన్నపేటలో పలు రైలు ఆపాలని వినతి రామన్నపేట,

*ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :*

రామన్నపేట రైల్వే స్టేషన్ లో నారాయణాద్రి, ఫలక్‌నామ ఎక్స్ ప్రెస్ రైళ్ళను ఆపాలని రామన్నపేట బిజెపి నాయకుల ఆధ్వర్యంలో కేంద్ర మంత్రికి గతంలో ఇచ్చిన వినతి పత్రం అందివ్వగా మంత్రిత్వ శాఖ ద్వారా వచ్చిన లెటర్ ను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అనిల్ కుమార్ జైన్ కు ఉత్తర్వులను మంగళవారం అందజేశారు. తప్పకుండా రామన్నపేటలో ఫలక్నామ నాయనా నారాయణాద్రి ఎక్స్ ప్రెస్ లను ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లపు దుర్గయ్య, ఎస్సీ




మోర్చా ప్మండల అధ్యక్షులు రాపోలు రమేష్, బిజెపి మండల ఉపాధ్యక్షుల భువనగిరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*రామన్నపేట ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :*

మండలంలోని సిరిపురం గ్రామంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు గ్రామ పద్మశాలి సంఘం సభ్యులు పూర్ణకుంభంతో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను స్వాగతం స్వాగతం పలికారు. శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, మాజీ



ఎంపిటీసీలు వేమవరం సుధీర్ బాబు, పున్న వెంకటేశం, జిల్లా నాయకులు ఎస్ కె చాంద్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాసరెడ్డి, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు మిర్యాల మల్లేశం, అప్పం శ్రీరాములు, కడారి శివ, నల్ల సైదులు, కూనూరు మహేష్, శ్రవణ్, చిరు, మధు, అప్పం శ్రీనివాస్, జెల్లా శ్రీనాథ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.


# ఈఎస్ఐ ఉద్యోగుల నిరసన

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:*

భీమ వైద్య సేవల శాఖలను ( ఈఎస్ఐ) మూసివేసి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలకు వ్యతిరేకంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఈఎస్ఐ ఆస్పత్రి సిబ్బంది మంగళవారం ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కుట్ర చేస్తూ ఉద్యోగుల్లో భయాందోళన కలిగిస్తున్నారని, ఈ ప్రతిపాదనను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాఖికే అశ్విని ఇన్చార్జి మెడికల్ ఆఫీసర్,డా సిహెచ్ మధులిక గైనకాలజిస్ట్, ఏనుగు చంద్రకళ స్టాఫ్ నర్స్, ఓ ప్రేమలత స్టాఫ్ నర్స్, అరవీణ ఫార్మసిస్ట్, పాశం రమేష్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్, యాదగిరి ల్యాబ్ టెక్నీషియన్, సిబ్బంది పాల్గొన్నారు.



## భువనగిరి వార్త



# క్యాన్సర్ వ్యాధిపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

*బీబీనగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:*



ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు, అందరూ అప్రమత్తంగా ఉండాలని డిహెచ్ఓ శిల్పిని అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని వైద్య పరీక్షలు నిర్వహించి తమ వృత్తి ధర్మాన్ని కాపాడుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం మోనిక రెడ్డి, డాక్టర్ ఎస్ వి సుష్మ, కే భవాని, మనోహర, జోష్న, అఘోరమ, హెల్త్ సూపర్వైజర్ పద్మజ, శాంతి కుమారి, ప్రభాకర్, శేఖర్ రెడ్డి, ఆనంద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:*



మండలంలోని తిమ్మాపురం గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ,తాజా మాజీ సర్పంచ్ కొమురవెల్లి రాంరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంను నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కోసున అంజయ్య,ఉపాధ్యక్షుడిగా బొంత మల్లయ్య, ప్రధాన కార్యదర్శి గా తోర్పునూరి చంద్రయ్య, కోశాధికారిగా బట్టు మహేష్, కార్యవర్గ సభ్యులుగా దిగోజు నరసింహా చారి, బొంత ఐలయ్య, సామల రమేష్, చిలువేరు అంజయ్య, తోటకూరి స్వామి, తుమ్మల గోపాల్ రెడ్డి, నోముల అంజిరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# డాక్టరేట్ పొందిన సత్యనారాయణ కు సన్మానం

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :*



శ్రీనరసింహస్వామి డిగ్రీ కళాశాల అద్యాపకులు ఎన్ సత్యనారాయణ డాక్టరేట్ పొందిన సందర్భంగా మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి రీసెర్చ్ చేసి పి హెచ్ డి పూర్తి చేసి, ఫిజిక్స్ లో డాక్టరేట్ పొందడం కత్తి మీద సాము వంటిదని, అనతి కాలంలోనే పి ఎచ్ డి పూర్తిచేసి కళాశాలకి మంచి పేరు తెచ్చిన సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ జనరల్ స్టడీస్ లో తన పరిశోధన పత్రాలను కరోనాకాలంలో కూడా వదిలిపెట్టకుండా పరిశోధన పూర్తి చేశానని, అందుకు సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి రమేష్, అధ్యాపకులు కిష్టయ్య, పి.బాల్ రెడ్డి, ఎన్.సుధా, కనక బాలరాజు, ఆర్.సిద్ది రాములు, ఆర్ రామకృష్ణ, ఎస్ రామకృష్ణ , కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం

..బిజెపి నాయకులు

**చండూరు,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు,మున్సిపాలిటీ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం చండూరు పట్టణ కేంద్రంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ 2025-26 కేవలం లెక్క పద్దు మాత్రమే కాదని, ఇది నరేంద్రమోదీ దార్శనికత,స్వావలంబన ,వృద్ధి ,శ్రేయస్సుతో కూడిన వికసిత్ భారత్‌కు ఒక రోడ్ మ్యాప్ అన్నారు.భవిష్యత్తుకు బంగారు బాట పరిచేలా ఉన్న బడ్జెట్‌ను రూపొందించినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ,ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పేద మధ్య తరగతి ప్రజలకోసం 12లక్షల రూపాయలవరకు ఇన్కమ్ టాక్స్ లేకుండా చేసినందుకు ప్రజల తరపున వారికి దన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్ధన్‌రెడ్డి,ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం,జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి



లింగస్వామి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నేపర్తి యాదగిరి, యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి రావిరాల శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి పడసనబోయిన శ్రీను,మండల ఉపాధ్యక్షులు జెట్టి యాదయ్య,జిల్లా నాయకులు తడకమల్ల శ్రీధర్,ఇరిగి ఆంజనేయులు,బిజిలి యాదయ్య,పేర్ల గురుస్వామి,యువ మోర్చా పట్టణ అధ్యక్షులు దోటి శివ,యువమోర్చా జిల్లా నాయకులు వేముల పవన్,గుండు శ్రీకాంత్,బూత్ అధ్యక్షులు చిట్టిప్రోలు వెంకటేశం,తోకల రవీందర్,చెరిపల్లి కృష్ణ,బోయపల్లి కిరణ్,నాయకులు మంచుకొండ సాగర్, తీరందాసు నర్సింహ,తాడిశెట్టి సాయి ,తదితరులు పాల్గొన్నారు.

# తమ గ్రామానికి రోడ్ల నిర్మాణం చేపట్టడంతో గ్రామస్తుల హర్షం






**చండూరు రూరల్,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:** చండూరు మండలంలోగల చొప్పరివారి గూడెం గ్రామపంచాయతీకి ఇటీవల బిటి రోడ్డు మంజూరు అయ్యి పనులు మొదలు కావడంతో గ్రామంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసి,ఎంతోమంది నాయకులకు మొంపెట్టుకున్నా, పలువురు రాజకీయ నాయకులు వాగ్దానాలు చేసినప్పటికీ రోడ్డు పనులు ప్రారంభించలేదని,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో నేడు రోడ్డు పనులు ప్రారంభం కావడంతో చొప్పరివారిగూడెం గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.వివిధ ప్రాతాలకు తక్కువ సమయంలో ప్రయాస లేకుండా ప్రయాణం చేయవచ్చని సంబర పడు తున్నారు. ఇంతకాలం గుంతలుపడి ఉన్న రహదారి బిటి రోడ్డుతో ప్రయాణం సులువవుతుందని అన్నారు.వర్షం వచ్చినప్పుడు గుంతలు పడి నీరు నిలిచి ప్రమాదాలకు నెలవుగా ఉన్న దారులు నేడు ఎమ్మెల్యే చొరవతో బిటిరోడ్డుగా మారడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ మాజీ సర్పంచ్ చొప్పరి అనురాధ వెంకన్న మాట్లాడుతూ గ్రామ ప్రజలు ప్రయాణం చేయాలంటే పలు ఇబ్బందులు పడుతూ వివిధ ప్రాంతాలకు వెళ్లడానికి అవస్థలు పడుతున్నారని,వాహనదారులు రహదారి సరిగ్గా లేక ప్రమాదాలకు లోనయ్యేవారని,నేడు బిటి రోడ్డు మంజూరు అయ్యి పనులు ప్రారంభం కావడం ఆనందంగా ఉందని,ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలి

...బోదాసు శ్రీనివాస్



**చింతపల్లి,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకొని క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని శాంతినికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ ,ప్రిన్సిపాల్ బోదాసు శ్రీనివాస్ అన్నారు.మంగళవారం పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజా ప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యా యులుగా తమ పాత్రలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధన చేసిన విధానం ఆకట్టుకుంది.విద్యార్థులకు స్వయంగా అనుభవం కోసమే,ఉపాధ్యాయ వృత్తిపట్ల గౌరవం పెంచడంకోసం స్వపరిపాలన దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ స్వపరిపాలన దినోత్సవంలో సిఎంగా మని చైతన్య,హోంమినిస్టర్‌గా చందు మణి, ఎడ్యుకేషన్ మినిస్టర్‌గా అనురాధ,ఎంపిగా ఇర్ఫాన్,ఎమ్మెల్యేగా పూజ,డిఈవోగా మణిదీప్,ఎంఈవోగా అనువల్లవి, ప్రధానోపాధ్యాయులుగా మహాలక్ష్మి వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,సిబ్బంది,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉత్తమ విద్య అందించడమే పిఆర్ఆర్ లక్ష్యం

...చెల్లం పాండురంగారావు

**చండూరు,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న పేద,మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే పిఆర్ఆర్ అక్షమని ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ చెల్లం పాండురంగారావు అన్నారు.మంగళవారం చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఉపయోగపడేవిధంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించబడిన లాస్ట్ మినిట్ రివిజన్ బుక్‌ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు,గురుకుల పాఠశాలలు,ఆదర్శ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్రస్థాయి నిపుణులచేత పదవతరగతి పరీక్షల కోసం ప్రత్యేకంగా రూపొందింపజేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు.ఇంతటి మంచి అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం పాఠశాలలో చదువుతున్న 78మంది విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలను తమ చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎడ్ల భిక్షం,ఉపాధ్యాయులు బొమ్మరబోయిన చందు,ఫౌండేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.




## మునుగోడు వార్త

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**చింతపల్లి,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా ఉందని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సముద్రాల నగేష్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రధాని మోడీ చిత్రపటానికి బిజెపి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడీ ఆధ్వర్యంలో భారతదేశం మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. బడ్జెట్ సమావేశాలలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజలకు న్యాయం జరిగేలా ఉందన్నారు. ఈ కార్య క్రమంలో బిజెపి నాయకులు శివర్ల రమేష్‌యాదవ్,వెన్నం శేఖర్,కుక్కుడపు రామకృష్ణ,పిల్లి వెంకన్న, బొడ్డు మహేష్,కుందేల చెన్నయ్య,గజ్జి అభినవ్,తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభకు తరలి రావాలి

**చింతపల్లి,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:**




ఫిబ్రవరి 7న తలపెట్టిన ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బహిరంగ సభకు తరలిరావాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మండల అధ్యక్షులు రమేష్,నియోజకవర్గ ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ కోరారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న లక్ష డప్పులు ,వేయిగొంతుకలు అనే బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు మండలంలోని అన్ని గ్రామాలనుండి విద్యార్థులు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నల్ల కాశయ్య,అఖిల,శిరీష,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొమ్మనబోయిన జన్మదిన వేడుకలు



**కట్టంగూర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త** మండలంలోని అయిటిపాముల గ్రామానికి చెందిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కట్టంగూర్ మార్కెట్ జడ్పిటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్ లు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బచ్చుపల్లి గంగాధర్ రావు, మిట్టపల్లి శివశంకర్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, సురేందర్, మన్నెం మణిదీప్ లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కులదమాషా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్స్ అమలు చేయాలి

### జిల్లా కన్వీనర్ చెట్టుపల్లి కాశిరావు



**నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 4** నకరికల్లు పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్బులో నల్లగొండ జిల్లా బహుజన మహాసభ ఆధ్వర్యంలో ఎస్సీ బీసీ రిజర్వేషన్లపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సభ బహుజన మహాసభ జిల్లా కన్వీనర్ అధ్యక్షత వహించగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల కల్లా బీసీలకు జనకుల దామాషా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కేటాయిస్తూ చట్టసభలలో విద్య ఉద్యోగం సకల సామాజిక రంగాలలో రిజర్వేషన్స్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం ఎస్సీ రిజర్వేషన్స్ మొత్తం 59 కులాలకు జన కుల దామాషా నిష్పత్తి ప్రకారం అసెంబ్లీలో పార్లమెంటులో రిజర్వేషన్ పై ఆమోదరం ముద్ర వేయాలని డిమాండ్ చేస్తున్నా అసెంబ్లీ పార్లమెంటు చట్టసభలలో మహిళా కోటను 50 కేటాయించి విద్యా ఉద్యోగ రంగాలలో కుల దామాషా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం గ్రామీణ ఉపాధి హామీ పథకం లింకు పెట్టకుండా మహాలక్ష్మి పథకంలో వ్యవసాయ కూలీలకు మున్సిపాలిటీలలో కూడా 2500 రూపాయలు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఈ సమావేశంలో బహుజన మహాసభ జిల్లా కన్వీనర్ చెట్టుపల్లి కాశీ రావు బహుజన కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకులు బొల్లి కొండ లింగయ్య .యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తిరుగుడు రవి యాదవ్. ఓబీసీ హక్కుల జాతీయ అధ్యక్షులు కార్డింగ్ల యాదగిరి యాదవ సంఘం నాయకులు పుణ్యమూర్తి లింగయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఏతాకుల కిరణ్ కాటేపల్లి శ్రీరాములు నకరికంటి నరేష్ నిరంజన్ బీసీ సంఘం నాయకులు యహ దాస్ కనుకుల జాన్ రెడ్డి బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

# చెరువుగట్టు బ్రహ్మోత్సవాలలో అధికారుల నిర్లక్ష్యం

### అన్య మతస్థులకు అందలం, వేద పండితుల అసహనం
### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు



**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతూ జిల్లాకే తలమానికంగా నిలుస్తున్న ప్రసిద్ధ శైవ క్షేత్రం నల్లగొండ జిల్లా, నార్కెట్‌పల్లి మండలం చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో అధికారుల నిర్లక్ష్యం వల్ల వేద పండితులు ఆవేదనకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడింది. వివరాల్లోకి వెళితే ఈ నెల రెండో తేదీ నుంచి ఎంతో అంగరంగ వైభవంగా, అట్టహాసంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలలో మైక్ సెట్ నిర్వహణను అన్యమతస్థులకు అప్పజెప్పడంతో బ్రహ్మోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ఏర్పాటు చేసిన సౌండ్ సిస్టం సరిగా లేకపోవడంతో వేద పండితులు తీవ్ర అసహనానికి గురయ్యారు. పూజా కార్య క్రమంలో భాగంగా దేవాది దేవతలను ఆవాహన చేస్తు వేద మంత్రోచ్చరణ ఉచ్చరిస్తున్న సమయంలో సౌండ్ సిస్టం అనేకసార్లు అంతరాయం కలిగించడంతో వేద పండితులు నిస్సహాయ స్థితిలో తమ మంత్రోచ్చరణను కొనసాగించాల్సి వచ్చింది. ఎన్నిసార్లు ప్రయత్నించినా సౌండ్ సిస్టం సెట్ కాకపోవడంపై వేద పండితులు నిరుత్సాహానికి గురయ్యారు. హిందూ దేవాలయాలలో ఇతర మతస్తులకు పనులు అప్పజెప్పకూడదన్న కనీస జ్ఞానం అధికారులకు లేకపోవడం విడ్డూరమని అక్కడికి వచ్చిన పలువురు భక్తులు ఆరోపించారు.

**అన్యమతస్తులకు పనులు అప్పజెప్పిన అధికారులను వెంటనే శిక్షించాలి-**
**మేడబోయిన శ్రీనివాస్ యాదవ్, బిజెపి నాయకులు**

తెలంగాణ రాష్ట్రం తో పాటు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి స్వామివారి బ్రహ్మోత్సవాలకు అనేకమంది భక్తులు వస్తారని అలాంటి పవిత్ర స్థలంలో సౌండ్ సిస్టం నిర్వహణ అన్యమతస్థులకు కట్టబెట్టిన అధికారులను తక్షణమే విధుల నుంచి తొలగించి కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు మేడబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఇప్పటికే ఆలయానికి చెందిన దుకాణాలలో అన్యమతస్థులకు కేటాయించి క్షేత్రానికి వచ్చే భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు, అది చాలక ఇప్పుడు ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం శోచనీయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సస్పెండ్

*కోదాడ, ఫిబ్రవరి 4 , ప్రభాతవార్త::*

మండల పరిధిలోని నెమలిపురి ( మునగాల) గురుకుల పాఠశాల విద్యార్థులు పాఠశాలలో ఘర్షణ పడి పారిపోయిన సంఘటనలో పాఠశాల ప్రిన్సిపల్ ఝాన్సీని రాష్ట్రం ఉన్నతాధికారులు విధుల నుండి తప్పిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పాఠశాలలో శనివారం ఆదివారం జరిగిన సంఘటనలకు సంబంధించి ఉన్నతాధికారులకు ఎలాంటి సమాచారాన్ని అందించని కారణంగా క్రమశిక్షణ చర్యల కింద ప్రిన్సిపల్ను రాష్ట్ర ఉన్నతాధికారి హర్షిని విధుల నుండి తప్పించినట్లు సమాచారం. పర్యవేక్షణలో అలసత్వం వహించినందుకు జిల్లా గురుకులాల పర్యవేక్షణ అధికారి విద్యా రాణి కి షోకేస్ నోటీసులు జారీ చేశారు.

## ఎంజియూ అధ్యాపకురాలు శాంత కుమారికి ఉస్మానియా డాక్టరేట్ ప్రధానం

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు డి రవీందర్ మార్గదర్శకత్వం లో " నియోడియం గెడలోనియం లను నికెల్ మరియు నిఖిల్ జింక్ ఫెరైట్ల సంయోగం చెందిన నానో ఫర్ రైట్ల ధర్మాలు" అనే అంశంపై పరిశోధన చేసి తన పరిశోధన గ్రంథాన్ని సమర్పించి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందారు ఎంజియు అధ్యాపకురాలు శాంత కుమారి. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం కేంద్రానికి చెందిన పల్ల ముత్తయ్య, లక్ష్మమ్మ ఏడవ సంతానమైన పల్ల శాంతకుమారి ప్రాథమిక విద్యాభ్యాసం దామరచర్ల అనంతరం మిర్యాలగూడ లో పూర్తి చేసారు. ఈ పదార్థాలను డాటా స్టోరేజీ పరికరాల తయారీలో మరియు ఆడియో వీడియో టేప్ పిగ్మెంట్లలో మ్యాగ్నెటిక్ సెన్సార్లను డ్రగ్ డెలివరీలో మరియు డేటా స్టోరేజ్ డివైస్లలో వినియోగిస్తారని తెలిపారు. తమ సహాధ్యాపకురాలు డాక్టరేట్ అందుకోవడం పట్ల సహచర అధ్యాపకులు డా సత్తిరెడ్డి, మిత్రులు ఆత్మీయ కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

## రాష్ట్రం ఊసేలేని బడ్జెట్ కాపీలు దగ్ధం

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*



ఇటీవలి ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగానికి, రైతు పంటలకు మద్దతు ధరలకు సంబంధించిన ఊసే లేకపోవడం రాష్ట్రానికే అవమానకరం అని సిపిఎం నాయకులు విమర్శించారు. మంగళవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ కాపీలను, దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ నిరసనను తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చింతపల్లి బయన్న ,మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య, అర్థం శ్రీనివాస్ ,ఆమనగంటి గోపి ,నరేష్, ఆమనగంటి గోపి, పళ్ళ అశోక్ ,ఆమనగంటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** మండలంలోని నక్కలపల్లి గ్రామంలో నెలకొల్పిన శ్రీ అభయాంజనేయ స్వామి 4వ వార్షికోత్సవ ఉత్సవాలను మంగళ వారం ఆలయంలో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవాల సందర్భంగా మాజి జడ్పీ ఛైర్మన్ బండ నరేందర్ రెడ్డి ,బండ దామోదర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఈద మాధవి నర్సింహ, వల్లపు శంకరయ్య, బిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి భాషపాక రవికుమార్, మాజి వార్డు సభ్యులు గుత్తా కరుణాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు తరినే విష్ణుమూర్తి, వరికుప్పల శ్రీను, గద్దగూటి లింగయ్య, సింగారపు రవి పాల్గొన్నారు.




## మాలల మాదిగల మధ్య చిచ్చు పెట్టి ఆనందిస్తున్న రేవంత్ రెడ్డి

### -మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఎస్సీ వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చి మాటమీద నిలబడలేక మాలల మాదిగలకు మధ్య చిచ్చు పెట్టి ఆనందిస్తున్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆరోపించారు నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. మంగళవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మాలలు హైదరాబాదులో సభ పెట్టుకుంటామంటే అనుమతి ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మాదిగలు డప్పు కళా ప్రదర్శన చేస్తామంటే వీఐపీలు తిరుగుతారనే సాకు చెప్పి అనుమతులకు అడ్డుపడుతున్నారు ఇది సరైనది కాదని అన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న జరగబోయే లక్ష డప్పులు ..వెయ్యి గొంతులు కళా ప్రదర్శనకు అనుమతించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం జన్మదిన వేడుకలు

*కట్టంగూర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం కట్టంగూర్ బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టంగూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూరు మండల పార్టీ అధ్యక్షులు నీలం నాగరాజుగౌడ్, బిజెపి జిల్లా నాయకులు కోమటి భాస్కర్, పాదూరి వెంకట్ రెడ్డి, పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్, మండల నాయకులు చెరుకు నాగరాజు, బసవోజు వినోద్, పందుల యాదయ్య, ఫోలోజు జలేంద్రాచారి, వేముల వెంకట్, గంజి ఆంజనేయులు, బొమ్మగాని నాగరాజ్, అంతటి రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రోబాల్ రాష్ట్ర జట్టుకు ఎంపిక పట్ల అభినందనలు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర త్రో బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిట్యాల పట్టణంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడాకారుల ఎంపికలో నార్కట్ పల్లి మండల కేంద్రానికి చెందిన మహాత్మ స్కూల్ విద్యార్థులు కన్నెబోయిన వైష్ణవి, ఎడమ యశ్వంత్, ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె.వాణి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడలు వల్ల విద్యార్థులలో పోటీతత్వం పెరుగుతుందని క్రీడల వల్ల విద్యార్థులు ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు సిగ సంతోష, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు

# ఉపాధి హామీలో నీటి సంరక్షణకు సంబంధించిన పనులను చేపట్టాలి

**ప్రతి గ్రామంలో 50 మంది కూలీలు హాజరు కావాలి**

**ఆకస్మిక తనిఖీ కార్యాలయంలో రికార్డులు,పీఏ పల్లి వన నర్సరీ పరిశీలన**

**మండలంలోని రైతుల మెటీరియల్ బిల్లులను త్వరగతిన పూర్తి చేయాలి**

**నిర్లక్ష్యం వహిస్తే ఉపాధి సిబ్బందిపై చర్యలు తప్పవు**

**దేవరకొండ క్లస్టర్ ఏపీ డి యామిని**

*పెద్ద అడిశర్ల పల్లి, 04 ఫిబ్రవరి ప్రభాతవార్త:*

ఉపాధి హామీ పథకంలోని రైతులకు అవగాహన కల్పించి వారి భూములో ఎక్కువగా నీటి సంరక్షణ పనులను గుర్తించి అట్టి పనులను మండలంలోని ప్రతి గ్రామంలో మొదలు పెట్టాలని,తెలంగాణ మన మహోత్సవం కోసం మొక్కలను సిద్ధం చేసుకోవాలని దేవరకొండ క్లస్టర్ ఏపీ డి యామిని అన్నారు, మంగళవారం నాడు మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రైతులకు సంబంధించిన మెటీరియల్ రికార్డులను పరిశీలించడంతో పాటు మండల కేంద్రంలోని వన నర్సరీలోని విత్తనోత్పతిని ఆమె పరిశీలించారు, అనంతరం మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు, ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ లోని మన నర్సరీలో విత్తనోత్పతి మంచిగా వచ్చే విధంగా పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తగు చర్యలను తీసుకునే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు వారికి సలహాలు సూచనలు చేయాలని ఆమె తెలిపారు, ఉమ్మడి మండలంలోని 31 గ్రామపంచాయతీలోని ప్రతి గ్రామంలో 50 మంది ఉపాధి కూలీలు పనులకు హాజరయ్యే విధంగా చూసు కోవాలని అన్నారు, గ్రామపంచాయతీలో తప్పనిసరిగా నీటి సంరక్షణ పనులు ఫారం పాండ్స్, కందకాలు, ఊట కుంటలు,వంటి పనులను చేపట్టాలని అన్నారు, వాటి వలన కలిగే ఉపయోగాలను లాభాలను గ్రామస్థాయిలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు రైతులకు ప్రజలకు అర్థమయ్యే విధంగా చెప్పాలని అన్నారు, ఇలా చేయడం వలన రైతుల ఆర్థిక స్థితిగతులలో మార్పుతో పాటు ఆ గ్రామాలలో స్థిరాస్తులుగా కనిపిస్తాయని ఆమె తెలిపారు, మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో



రైతులకు సంబంధించిన మెటీరియల్ పేమెంట్లు త్వరగతిన పూర్తి చేయాలని సంబంధించిన అధికారులను ఆదేశించడం జరిగింది, ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సంబంధించిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ చంద్రమోళి,దేవరకొండ క్లస్టర్ టిపి జహీర్, ఏపీవో శ్రీనివాస్, ఈసీ నాగేంద్ర చారి, టెక్నికల్ అసిస్టెంట్ దశరథ రెడ్డి, అలివేలు, రవి, ధరమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## క్లస్టర్ రీఆర్గనైజేషన్ చేయాలని వినతి

*కట్టంగూర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త*



వ్యవసాయ శాఖలో క్లస్టర్ రీఆర్గనైజేషన్ చేయాలను కోరుతూ మంగళ వారం నకిరేకల్ నియోజకవర్గం అన్ని మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు డివిజన్ అధికారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు వ్యవసాయ విస్తరణ అధికారులు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని మండలాల్లో కంటే ఇక్కడి మండలంలో ప్రతి ఏఈఓ క్లస్టర్ కి పదివేల ఎకరాల నుంచి 20 వేల ఎకరాల వరకు ఒక్క అధికారి మాత్రమే ఉన్నారని, కానీ ఇతర జిల్లాల్లో మండలాల్లో ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ప్రతి ఏఈఓ క్లస్టర్ కు 5వేల ఎకరాలు మాత్రమే ఉంది ఉండాలని, నకిరేకల్ డివిజన్లో ప్రతి ఏఈఓకి 5వేల ఎకరాలు మాత్రమే ఉండే విధంగా క్లస్టర్ రీఆర్గనైజేషన్ ఆర్గనైజేషన్ చేయాలని సంబంధిత నకిరేకల్ డివిజన్ ఏడిఏకి అందజేసిన వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో విస్తరణ అధికారులు కల్లపల్లి పరశురాములు, నవీన, మోపిన్ కీర్తి, ప్రదీపు, శ్రవణ్, లింగయ్య, ఇదహితుల, బాలరాజు, ఉమేష్, నాగరాజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలి

*డిండి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త*

జంతుక రేణయ్య మాదిగ ఆధ్వర్యం లో డిండి మండల కేంద్రం లో అంబేద్కర్ బాబు జగ్జీవన్ విగ్రహల వద్ద గోడపత్రికలు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిండి మండల అధ్యక్షులు జంతుక రేణయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే బోయే లక్ష డబ్బులు వేల గొంతుకలు ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా కానీ విని ఎరుగని రీతిలో హైదరాబాద్ నగరంలో జరిగే మహా సాంస్కృతిక ప్రదర్శనను జయప్రదం చేయడం కోసం మాదిగ, ఉప కులాల ప్రజలు డప్పు సంకనేసుకుని ఊరికి ఒక బస్సు తీసుకుని డిండి (గుండ్లపల్లి) మండలము నుండి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపు నిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వర్గీకరణ పై ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి మంత్రి వర్గంలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు యెదుర్ల విజయ్ కుమార్, బుషిపక బాలయ్య, బూషిపక సాలయ్య, చింతపాలి వెంకటయ్య, బుషిపాక వెంకటేష్, గుడాటి వెంకటయ్య, సాయిబాబు, అర్కపల్లి అజయ్, నల్ల శంకర్, బుషిపాక పర్వతాలు, మలెపాకుల నరేందర్, అరెకంటి శ్రీను పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం


*కట్టంగూర్, ఫిబ్రవరి 4, ప్రభాత వార్త*



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు, అన్ని రాష్ట్రాలకు మేలు చేకూరే విధంగా ఉందని హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కట్టంగూర్ మండల బిజెపి అధ్యక్షుడు నీలం నాగరాజ్ గౌడ్ అద్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభి షేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు కోమటి భాస్కర్, పాదూరి వెంకట్ రెడ్డి, పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్, మండల నాయ కులు చెరుకు నాగరాజు, బసవోజు వినోద్, పంధుల యాదయ్య, ఫోలోజు జలేంద్రాచారి, వేముల వెంకట్ బూత్ అధ్యక్షులు గంజి ఆంజ నేయులు, బొమ్మగాని నాగరాజ్, అంతటి రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దైవచింతలతోనే మానసిక ప్రశాంతత: మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీందర్ కుమార్

*పెద్ద అడిశర్లపల్లి, 04,పిబ్రవరి, ప్రభాతవార్త:*



దైవచింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు, మంగళవారం నాడు పీఏపల్లి మండలం లోని మేడారం గ్రామంలోని జాతర సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకుంటేనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యల్గూరి వల్లపురెడ్డి, సీనియర్ నాయకులు రేటినేని ముత్యంరావు, చింతపల్లి సుభాష్, మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నరసింహ, బీసీ సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, ఎర్ర యాదగిరి, గోలి గిరి, రాయనబోయిన శీను, దామోదర్,వెంకట్, రవి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# నల్లగొండ వార్త

## పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులు అవగాహన

*చింతపల్లి,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:*




మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఎస్ఐ యాదయ్య హరిజనాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌పై అవగాహన కల్పించారు. ప్రభుత్వరంగ సంస్థలు వాటి పనులు అనే అంశంలో భాగంగా ప్రాజెక్టు వర్క్ నిమిత్తం ఎంపిపిఎస్ విద్యార్థులు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్ ఎందుకు,దాంట్లో ఎవరెవరు ఉంటారు,వారి విధులతోపాటు ,ఒకవేళ పోలీస్ స్టేషన్ లేకుంటే ఏమవుతుంది తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ నిర్వహణ,ఆయుధాల వినియోగం,ఫిర్యాదులు ఎలా స్వీకరిస్తారు,దానిపై దర్యాప్తు ఎలా కొనసాగిస్తారు,సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయనే వాటిపై వారికి వివరించారు.అదేవిదంగా వాటిని నిరోధించడం,వాటిబారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర అంశాలతోపాటు చైల్డ్ ఫ్రెండ్లీ పోలీసింగ్ గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ చట్టం గురించి తెలుసుకోవాలని,దేశ రక్షణకు సైన్యం ,పోలీస్ శాఖలో పని చేయడానికి ముందుకు రావాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ఎమ్మార్సిని సందర్శించి అక్కడ జరిగే పనుల గురించి షఫీని అడిగి తెలుసుకున్నారు.ఇందుకు సహకరించిన ఎస్ఐ యాదయ్యకు,అనుమతించిన మండల విద్యాధికారి నీరుడు అంజయ్యకు పాఠశాల ప్రధానోపాద్యాయులు శేషు పాఠశాల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పతకాలు సాధించిన జిల్లా పోలీస్ సిబ్బందిని అభినందించిన ఎస్పి శరత్ చంద్ర పవార్

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 4*



కరీంనగర్‌లో జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్2025 జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన ఈ క్రీడల్లో నల్లగొండ జిల్లా పోలీస్ క్రీడాకారులు వ్యక్తి గత పోటీలు 800 మీటర్ల మెన్ అండ్ ఉమెన్ 2 బంగారు పతకాలు, స్విమ్మింగ్ పోటీల్లో 2 బంగారు పతకాలు,2 సిల్వర్ పతకాలు,1500 మీటర్లు ఉమెన్ పోటీల్లో 1 సిల్వర్, బ్యాట్మెటెన్ డబల్స్ లో సిల్వర్, వాలీబాల్,కబడ్డిలో సిల్వర్ మరియు హాకీ లో కాంస్యం పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులు జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా జిల్లా, జోనల్ స్థాయిలో ఉత్తిమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించినందుకు క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇదే స్పూర్తిని కనబరుస్తూ ప్రతి రోజూ సాధన చేస్తూ ముందుకు సాగుతూ రాబోయే రోజుల్లో జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐలు హరి బాబు, శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాల్సిందే

*భువనగిరి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*

:వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నియమా నిబంధనలు పాటిస్తూ విధులు నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి నోడల్ ఆఫీసర్లనుఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నియమించిన నోడల్ అధికారులు తమ విధులు నియమ నిబంధనలను పాటిస్తూ రోజువారి రిపోర్టులు సమయంలో పంపాలని, జిల్లాలో మొత్తం 985 ఓటర్లు ఉన్నందున వారు సకాలంలో వచి ఓటు హక్కు వినియోగించుకునేలా తగిన ఏర్పాట్లు చేయాలని, పోలింగ్ కేంద్రాలకు అవసరమైన మెటీరియల్ ను సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేర్చాలని, 17 పోలింగ్ కేంద్రాలకు 6 రూట్ల ద్వారా 17 మండలాలకు బ్యాలెట్ బాక్సులు పంపే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. బ్యాలెట్ బాక్సులు పోలింగ్



కేంద్రాలకు పంపే ముందల పరిశీలన చేయాలన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సంబంధిత నోడల్ అధికారులు, సూపరింటెండెంట్ లు రామారావు, శాంతి లాల్, డిటి సురేష్, ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయం లో ఘనంగా రథసప్తమి వేడుకలు

*హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:*

మండలంలోని గోపాలపురం గ్రామంలో ని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో రథసప్తమి సందర్భంగా మంగళవారం విశేష పూజలు జరిపారు . ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి శ్రీ ఆంజనేయస్వామి కి మాన్యుసూక్తం తో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లి దళాలతో సహస్రనామార్చన అర్చకులు అలహరి నరసింహాచార్యులు నిర్వహించారు. స్వామివారికి అరటి పండ్లు, పులిహోర ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ఆరగింపు ,నీరాజన మంత్రపుష్పం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. రథసప్తమి సందర్భంగా భక్తులు



తమ వాహనాల కు పూజలు చేయించారు. కార్యక్రమంలో మూడుంబై అన్వేష్ కుమారాచార్యులు ,ఈవో టీవి చలపతి, గురునాథం, కామిశెట్టి సీతారావమ్మ, జగన్నాథం ,నాగరాజు, భక్తులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## చల్లూరు సహాయోగ్ గోశాలలోని అక్రమాలను అడ్డుకోవాలి

### గోశాల నిర్వహకులపై చర్యలు తీసుకోవాలి వి. హెచ్. పి బజరంగ్ దళ్ డిమాండ్

*రాజాపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*

రాజపేట మండలం చల్లూరు గ్రామంలోని సహాయోగ్ గోశాల నిర్వాహకులు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గోరక్షకులు పోలీసులు పట్టుకున్న గోవులను చల్లూరు గోశాలకు తరలిస్తుండగా నిర్వాహకులు వాటిని సరిగ్గా సాకకుండా వేరే పౌండేషన్ కు ఆదవ్జన్ పేరిట పొరుగు రాష్ట్రల్లోని కబేలాలకు విక్రయిస్తున్నారని,వీటన్నింటి పై సమగ్ర విచారణ జరిపి గోశాల వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్



కార్యకర్తలు డిమాండ్ చేస్తూ స్థానిక రాజాపేట తహసీల్దార్ దామోదర్ కి రాజాపేట సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ కి వినతి పత్రాలు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట వి. హెచ్. పి. అధ్యక్షులు బోగ జ్ఞానెందర్, మండల కార్యదర్శి ఇమ్మడి ఓం ప్రకాష్ బజరంగ్ దళ్ మండల సంయోజక్ సట్టు నాని యాదాద్రి జిల్లా సహాకార్యదర్శి బూర్జు సంతోష్ రెడ్డి యాదాద్రి జిల్లా కో కన్వీనర్ మార్క శ్రవణ్ యాదవ్. గాజె ప్రకాష్ కొల్లూరు రమేష్, సుదం నవీన్, భాషమైన గణేష్, నీలచందు, నరేష్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

*తుర్కపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం ఇబ్రహీంపురం గ్రామంలోని నరసింహస్వామి గుట్టపైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం వేద బ్రాహ్మణులు వేద మంత్రం చరణాలతో కళ్యాణ తంతును వైభవంగా నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహించారు .భక్తులు అమ్మవారికి ఒడిబియ్యాన్ని సమర్పించి ముక్కులను తీర్చుకున్నారు. కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు అన్నం ఇంద్రారెడ్డి సునంద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు తిరోక్కోవలూరు శ్రీనివాస్, నరేందర్,రవీందర్,ఉదయ్ కుమార్,నంద,గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే.. లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి ,బొమ్మలరామారం మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి,



మాజీ ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్,భాస్కర్ నాయక్, మాజీ సర్పంచులు నాంసాన్ సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు బూరుగు మధుసూదన్ రెడ్డి , కళ్యాణోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు... శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగాయపల్లి శివరాములు, నాయకులు,సామల కనకరాజు, కట్టెల సురేష్ యాదవ్, రంగుల దాత జంగ అంజిరెడ్డి రమాదేవి,పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలను ఇవ్వాలి

*ఆలేరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*

అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలను ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆలేరు మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం ఆర్ఐ పూర్ణచందర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలా లను ఇవ్వాలని ప్రభుత ్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో పోతు ప్రవీణ్, సంపత్, భవాని, సరిత, కవిత ,కందుల



విజయ, మాచర్ల లక్ష్మి ,సంతోష, మోనిక ,స్వాతి క్రాంతి సంధ్య యాదమ్మ లక్ష్మీ, మోనిక ,సంధ్యా ,ఉప్పలయ్య, యాదమ్మ ,పాల్గొన్నారు

# తుంగతుర్తి నియోజకవర్గం లో పెరిగిన ఓటర్ల సంఖ్య

*తిరుమలగిరి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త.*

తుంగతుర్తి నియోజకవర్గంలో గ తఅసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే ప్రస్తుత ఎన్నికల సమయంలో మహిళా ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. ఓటు హక్కు ప్రాధాన్యతపై గ్రామాలలో అవ గాహన కల్పించడం వల్ల ఎక్కువ సంఖ్యలో యువత ఓటు హక్కు నమోదుకు ఆసక్తి కన బరిచినట్లు అధికారులు పేర్కొంటున్నారు. త్వర లో జరిగే స్థానిక ఎన్నికల నేపథ్యంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో అధికారులు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తుండటంతో జనవరి 6వ తేదీన ఎన్నికల సంఘం ఓటరుజాబితాను విడుదల చేసింది.మహిళా ఓటర్లదే ఆధిక్యం..తుంగతుర్తి నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల ఓటర్ల కంటే ఈసారి 12,801 మంది పెరిగారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవ ర్గంలో 2,55,017 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,27,578 మహిళలు 1,27,431 మంది ఇతరులు 8 మంది ఉన్నారు. గత నెలలో విడుదల చేసిన జాబితా ప్రకారం నియోజకవర్గంలో 2,61,357 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,29,654 మంది, మహిళలు 1,31,697 మంది, ఇతరులు ఆరుగురు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్లు 2043 మంది అధికంగా ఉన్నారు. మండలాల వారిగా ఓటర్ల వివరాలు. మోత్కూర్. పురుషులు.13529. మహిళలు 13842. మొత్తం. 27371.అడ్డగూడూరు. పురుషులు. 11295. మహిళలు 680 మొత్తం. 22975. శాలిగౌరారంపురుషులు. 19889.మహిళలు 20392. మొత్తం. 40284.జాజిరెడ్డిగూడెంపురుషులు.19889. మహిళలు 12387. మొత్తం 24497. నూతనకల్. పురుషులు. 14429. మహిళలు 14489.మొత్తం. 28918మద్దిరాల పురుషులు 12546. మహిళలు. 12697. మొత్తం.25243. తుంగతుర్తి. పురుషులు. 17200.మహిళలు. 17185.మొత్తం. 34385. నాగారం. పురుషుడు. 12144.మహిళలు. 12438.మొత్తం. 24585. తిరుమలగిరి.పురుషులు. 16512. మహిళలు. 16587. మొత్తం 33099. నోటు. శాలిగౌరారం మండలంలో ముగ్గురు టాన్ జెండర్లు. నాగాల మండలంలో. ముగ్గురు తాంత్ జెండర్లు ఉన్నారు

## జిల్లా వైద్యాధికారి ఆకస్మిక సందర్శన

*రాజపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్ మంగళవారం రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వైద్య ఆరోగ్య సిబ్బందికి క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు . క్యాన్సర్ వలన వచ్చే ప్రమాదాలను గురించి వైద్య ఆరోగ్యశాఖ



సిబ్బందికి క్లుప్తంగా వివరించారు. క్యాన్సర్ అనేది చాలా ప్రమాదకరమైన వ్యాధి ఒకసారి సోకితే తగ్గిపోవడం చాలా కష్టమైనదని, రాకుంటా ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని సిగరెట్ ,గుట్కా ,పాన్ పరాగ్ మొదలైన వాటికి దూరంగా ఉండాలని తెలిపారు . ఆశా డేను పురస్కరించుకొని ఆశల యొక్క పెర్ఫార్మెన్స్ను పరిశీలించి గర్భిణీల యొక్క రిజిస్ట్రేషన్ ,పిఎన్సి, ఇమినేషన్ ,డెలివరీ శానిటేషన్ ,డ్రైడే మొదలగు విషయాలపై తగు సూచనలు చేసి జిల్లాలో ప్రతి టార్గెట్ నందు ముందుకు తీసుకురావాలని జిల్లాను ముందంజలో ఉంచాలని మనోహర్ తెలిపారు.

## మోడల్ స్కూల్ ప్రవేశ ధరఖాస్తుల కరపత్రాల ఆవిష్కరణ

**చింతపల్లి,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:** చింతపల్లి మండల తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశాల కరపత్రాన్ని మంగళవారం మండల విద్య వనరుల కార్యాలయంలో ఎంఈవో నీరుడు అంజయ్య,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అమ్ముల్ జమాల్ అస్రా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంఈవో అంజయ్య మాట్లాడుతూ 2025-26 విద్యాసంవత్సరానికి గాను 6వ తరగతిలో 100సీట్లు,7,8,9వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు.జనవరి 6వ తేదీనుండి ఫిబ్రవరి 28వ తేదీవరకు ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ధరఖాస్తు చేసుకున్నవారికి ఎప్రిల్ 13వ తేదీన పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ధరఖాస్తు రుసుము ఎస్సీ,బిసి,ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ.125,ఇతర విద్యార్థులు రూ.200 చెల్లించాలని అన్నారు.పరీక్ష హాల్‌టికెట్‌లను ఆన్‌లైన్ లో ఎప్రిల్ 3నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ,విద్యార్థులకు ఏప్రిల్ 13న అడ్మిషన్ టెస్ట్ నిర్వహిస్తామని తెలిపారు.విద్యార్థులు,తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.వారివెంట వెంకటరెడ్డి,అఖిలాష్,రవీందర్‌రెడ్డి,సురేష్,కర్ణాకర్,రాజశేఖర్‌రెడ్డి,మాధవి,భార్గవి,తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల పటిష్టతకే నాయకత్వ మార్పు



త్రిపురారం. ప్రభాతవార్త.

సమాజంలో లింగ వివక్షత లేకుండా అందరూ ఆర్థిక స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రభుత్వం ఇందిరా క్రాంతి పథం ద్వారా నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాల పటిష్టతకే నాయకత్వ మార్పు ని ఐకెపి ఎ పి యం ఎస్. అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆదేశాలతో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని 32 గ్రామపంచాయతీలో గల 54 గ్రామ సంఘాల పరిధిలోని 1175 స్వయం సహాయక సంఘాల నాయకత్వ మార్పు లక్ష్యంగా మండల సమాఖ్య బైలా ప్రకారం నిర్ణీత కాలం పరిమితి మేరకు పనిచేసేందుకు గాను ఈ నెలాఖరులోగా నూతన ఆఫీసు బేరర్స్ ను పారదర్శకంగా నిర్ణీత కాల పరిమితి ప్రాతిపదికన లాటరీ పద్ధతిలో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. నూతనంగా సవరించిన మార్గదర్శకాలమేరకు ప్రతి స్వయం సహా యక సంఘం నుండి ఇద్దరు ఆర్జీ సభ్యులను ఎన్నుకొని వారి నుండి ఈ సీ సభ్యులను వారి నుండి ఆఫీసు బేరర్స్ ను ఎన్నుకొని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులను మూడేళ్ల కాలపరిమితికి ఎన్నుకొనున్న ట్లు తెలిపారు. స్వయం సహా యక సంఘాల సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి తదితర రుణాలను పొంది వాటితో వారి జీవనోపాదులను పెంపొందించుకోవడం ఆర్థిక స్వావలంబన దిశగా పని చేసేందుకు దోహదపడుతుందన్నారు. ఎన్నుకోబడిన సభ్యులు నాయకత్వ పటిమను పెంపొందించుకొని సామాజిక బాధ్యతతో సామాజిక రుగ్మతల నివారణ తదితర సమాజ సేవా కార్యక్రమాల్లో సైతం పాల్గొనల న్నారు. ఆయన వెంట సీసీలు దేవ్ సింగ్, హేమ నాయక్, మురళి ఉన్నారు

## దోషులపై చర్యలు తీసుకోవాలి: బి ఆర్ ఎస్

త్రిపురారం. ప్రభాతవార్త:

అధికారము ఏ ఒక్కరికి శాశ్వతం కాదని, ఏ ప్రభుత్వమైనా ప్రజామోదం మేరకే పనిచేస్తుందని దానిని గమనించకుండా కొందరు ప్రతిపక్ష పార్టీలపై కవ్వింపు చర్యలకు పాల్పడడం శో చనీయమని బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి అన్నారు. మండలంలోని రాగడప శివారులో గత ప్రభుత్వ హయాంలో రాగడప కాపు వారి గూడెం రోడ్డు నిర్మాణం కొరకు ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని గత అర్ధరాత్రి కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన దృష్ట్యా పార్టీ మాజీ మండల అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు స్థానికులను ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధి పథకాల పేరుతో ఏర్పాటు చేస్తున్న శిలాఫలకాలను ధ్వంసం చేయడం గర్హనీయమని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, శాంతియుతంగా సామరస్య పద్ధతిలో అధికారంతో



సంబంధం లేకుండా ప్రజాసేవే లక్ష్యంగా వ్యవహరించలన్నారు. ఇలాంటి ఘటనలతో పార్టీ కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా సంఘటితంగా ఉండాలన్నారు.ఘటనకు పాల్పడిన దోషులను గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వారి వెంట నాయకులు పోషబోయిన సైదులు యాదవ్, రేవూరి కోటయ్య, వెంకన్న తదితరులున్నారు.

## సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు మస్జిద్ ముసల్లియాన్ వినతి

..మిర్యాలగూడ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణం పురాతన, వక్ఫ్ బోర్డు ఆధీనంలోని సరాయే మీరాలం మస్జిద్ కమిటీ పదవీ కాలం 16 నవంబర్ 2024న ముగిసిందని, అప్పటి నుండి ఆలనా పాలన చూడాల్సిన బాధ్యత వక్ఫ్ బోర్డు పై ఉందని. బోర్డు తరపున ప్రతినిధిని నియమించలేదన్నారు. రంజాన్ ఉపవాసాల మాసం మార్చి ఒకటి నుండి ప్రారంభం అవుతుందన్నారు. మస్జిద్ కు సున్నం వేసే పనులు, నీటి సరఫరా, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు బాధ్యులెవరు లేకపోవడంతో నిర్వహణ కష్టం అవుతుందన్నారు. మిర్యాలగూడ డివిజన్ వక్ఫ్ అధికారి బాధ్యతల దృష్ట్యా జిల్లా వక్ఫ్ ఇన్స్పెక్టర్ ను ఆదేశించి ఏర్పాట్లు






చేయించాల్సిందిగా కోరుతూ మంగళవారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి కు మస్జిద్ ముసల్లియాన్ వినతి పత్రంసమర్పించారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ మాజీ సభ్యులు ఎండి.అస్లాం, ముసల్లియాన్ షేక్ అబ్దుల్లా, ఎంఎ.నమీఖాద్రీ, ఎండి.ముజీబ్, ఎండి.ఆరిఫ్, ఎండి.జహాంగీర్, ఎండి మోహిద్, ఖాజా హమీదుద్దీన్, అయూబ్ పాల్గొన్నారు.

## లోన్ రికవరీ డ్రైవ్ నిర్వహించిన ఏపీఎం చంద్ర శేఖర్

మాడుగులపల్లి, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త.

మండలంలోని ఆగామోత్కూర్ గ్రామంలో, స్త్రీ నిధి,బ్యాంకు లింకేజీ లోన్, కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్(సిఐఎఫ్ ) లోన్ రికవరీ డ్రైవ్ నిర్వహించి రికవరీ చేసి, తెలంగాణ గ్రామీణ బ్యాంకు (టీజీబీ )ఆగామోత్కూర్ బ్రాంచి పరిధిలోని, సీసీలు,వివిఏ లతో కలిసి "కమ్యూనిటీ బేస్ట్ రికవరీ మెకానిజం(సీబీఆర్ఎమ్ )" మీటింగ్ కి హాజరయ్ ,క్రింది అంశాలు చర్చించడం జరిగిందని బ్రాంచి పరిధిలో, బ్యాంకు లింకేజ్ గ్రౌండింగ్ పెండింగ్ లో ఉన్న (18) సంఘాలు అమౌంట్ రూ,,లు 1.89,00,000 / (ఒక కోటి ఎనభైతొమ్మిది లక్షలు) గ్రౌండింగ్ గురించి మాట్లాడగా వారం రోజులలో గ్రౌండింగ్ పూర్తిచేస్తానని మేనేజర్ హామీ ఇచ్చారు.బ్రాంచి పరిధిలోని అన్ని గ్రామాలలో కలిపి సక్రమంగా అప్పులు చెల్లించని మహిళా సంఘాలు (17) ఒన్ టైమ్ సెటిల్మెంట్(ఓ టీ ఎస్ ) కింద, వీటికి ప్రస్తుతం



ఉన్న అప్పు నిల్వలో 25 శాతం చెల్లించినట్లయితే లోన్ క్లోజ్ చేసి మళ్ళీ 6 నెలలు సక్రమంగా పొదుపు చెల్లించినట్లయితే మళ్ళీ బ్యాంకు లోన్లను ఫిబ్రవరి 15 తేదీ లోపు మంజూరి చేస్తామని మేనేజర్ తెలిపారు. కార్యక్రమంలో మాడ్గులపల్లి ఏపీఎం బాషపాక చంద్ర శేఖర్,(ట జీబీ),ఆగామోత్కూర్ బ్రాంచి మేనేజర్ జె .దేవా నాయక్, సీసీలు,పి నాగయ్య, స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్, ఏ .ఉమామహేశ్వరి (వివి ఏ )లు రేణుక, లలిత,పద్మ,శైలజ,యాదమ్మ,నర్మద, నీలకుమారి తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## జన్మదినంను పురస్కరించుకుని అన్నదానం

నార్కట్పల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మానవ జన్మకు సార్థకత పరులకు సేవచేయడంలోనే ఉందని, మానవ సేవయే మాధవ సేవ అనే గొప్ప తత్వాన్ని చిన్న తనం నుండి మన సంతానానికి అలవాటు చేసి వారిలో మానవత్వాన్ని పెంపొందించాల్సిన ఆవశ్యకత తల్లిదండ్రులపై ఉందని ప్రతి ఒక్కరూ గుర్తించాలనే సందేశాన్ని అందించారు మండల కేంద్రానికి చెందిన బండారు రాంబాబు రాజ్యలక్ష్మి దంపతులు.తమ జన్మదినంను పరులకు సేవచేయడానికి వినియోగించడంలోనే ఎంతో పుణ్యమనే సందేశాన్ని ఇస్తూ తమ కుమార్తె బండారు దేవహర్షిణి పుట్టినరోజును సందర్భంగా మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి దాతృత్వం వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.నార్కట్పల్లి పట్టణ కేంద్రంలో మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న బాటసారులకు అనాథలకు అభాగ్యులకు ఒక్క పూట అన్నదాన సంస్థ నిర్వాహకులు దైద నాగరాజు.దాతలు ముందుకు వచ్చినా రాకున్నా తన సంకల్పాన్ని ముందుకు సాగిస్తూ ప్రజా సేవ చేస్తున్న నాగరాజు తనకు ఇంతటి కార్యక్రమంలో అవకాశం కల్పించినందుకు దాతలు కృతజ్ఞతలు తెలిపారు.సమాజంలో ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.అంతకు ముందు జిల్లాకే తలమానికమైన చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త

## కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండి చెయ్యి

-మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ డబ్బీకార్ మల్లేష్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త





కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగాన్ని విస్మరించి మొండి చెయ్యి చూపిందని మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ డబ్బీకార్ మల్లేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్‌లు అన్నారు. మంగళవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాతజాతీయ విద్యావిధానం పేరుతో విద్యావ్యవస్థ చిన్నాభిన్నంగా మారిందన్నారు. దేశంలో విద్యా వైద్య రంగానికి అధిక నిధులు కేటాయించిపేదలకు అందుబాటులో ఉంచాలన్నారు. కొఠారి కమిషన్ నివేదిక ప్రకారం బడ్జెట్‌లో 10శాతం నిధులు విద్యకు కేటాయించాలని, లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో దేశ వ్యాప్త ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగాప్రణాళికలు రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి కుర్రా సైదానాయక్, గర్ల్స్ కన్వీనర్ ప్రసన్న, జిల్లా కమిటీ సభ్యులు వీరన్న, సంపత్, మిర్యాలగూడ మండల కార్యదర్శి మణి, నాయకులు అనిల్, అఖిల్, శివ, బన్నీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం ఇప్పించాలని వినతి సబ్ కలెక్టర్‌కు వినతి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ శివారులో సంఘం పాలశీతలీకరణ కేంద్రం ఏర్పాటు చేసిన సౌరవిద్యుత్ ఫలకాల వెలుతురు వల్ల తమ పంట పొలం నష్టం జరిగిందని కౌలు రైతు అనుముల సైదులు అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో బాధ్యులపై చర్య తీసుకొని పంట నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము సాగు చేసిన య1-30ల పొలం సంఘం డైరీ తన పొలం చివర ఏర్పాటు చేసిన సోలార్ లైట్‌వలన తమ తీవ్రంగా నష్టపోయన్నారు.

## నేడు విద్యుత్ డిఈ కార్యాలయం ఎదుట ధర్నా

-టీజిఈఈ 327 యూనియన్ డివిజన్ కార్యదర్శి రాజేశ్వరరావు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

అనర్హులకు ప్రమోషన్లు కల్పిస్తున్నారంటూ నిరసనగా ఈనెల 5న ఉదయం 9గంటలకు విద్యుత్ డిఇ కార్యాలయం ఎదుట ఆందోళనచేపట్టనున్నట్లు టీజీఈఈ 327 యూనియన్ డివిజన్ కార్యదర్శి రాజేశ్వరరావు తెలిపారు. మంగళవారంస్థానికంగా అయన మాట్లాడుతూ మిర్యాలగూడ విద్యుత్ కార్యాలయం అక్రమాలకు అడ్డాగా మారిందని,విద్యుత్ డివిజన్ పరిధిలో లైన్‌మెన్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తికి లైన్ ఇన్స్పెక్టర్‌గా అడ్డదారిలో ప్రమోషన్ ఇచ్చేందుకు స్థానిక అధికారులు లైన్‌క్లియర్ చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై యూనియన్ పరంగా పలుమార్లు సమస్యను అయన దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేదన్నారు.సస్పెండ్ రిపోర్ట్ మంచిగా రాయాలని ఏఈని అసభ్య పదజాలంతో దూషించాడని, ఇదే విషయమై అధికారికి సదరు ఏఈ ఫిర్యాదుచేసినట్లు చెప్పారు. అతనిపై విజిలెన్స్ విచారణ నిర్ధారించినప్పటికీ చర్యలు తీసుకోకపోగా, ప్రమోషన్ ఇవ్వడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు.ఈ ధర్నాకు 337 యూనియన్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## వైభవంగా సూర్య జయంతి, రధ సప్తమి ఉత్సవములు

మేళ్లచెరువు ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం సూర్య జయంతి, రధసప్తమి ఉత్సవములు, వివిధ అభిషేకములు, వివిధ అర్చనలు, సూర్యనమస్కారములు, సుదర్శన హోమములు,దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు,పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు,సుదర్శన ం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచార్యులు,కొంకపాక



శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచా ర్యులు,జోష్యుల శ్రీరామచంద్రమూర్తి,స్వర్ణ యాజి వెంకట నారాయణ, రాజగోపాలం,మారేపల్లి పవన్‌కుమారాచార్యులుతోపాటు పెద్ద సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కొణతం సీతారాంరెడ్డి మృతి

నేరేడుచర్ల, ఫిబ్రవరి 4(ప్రభాతవార్త



నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సీతారాంరెడ్డి(82) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. గత నెల 28వ తేదీనఅనారోగ్యానికి గురైన ఆయనను హైదరాబాదులోని గచ్చిబౌలిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అప్పటి నుంచి ఆయన ఐసీలోనే ఉన్నాడు. ఆరోగ్యం క్షీణించడంతో మంగళ వారం తెల్లవారుజామున కన్నుమూశాడు. ఆయన 1973 నుంచి 1996 వరకు వరు సగా 4 సార్లు కాంగ్రెస్ పార్టీ నుంచి నేరేడుచర్ల సర్పంచ్ గా పనిచేశాడు. మధ్యలో రెండు సార్లు పదవీకాలం పొడగించడంతో ఆయన ఏకధాటిగా 23 ఏళ్ల పాటు సర్పంచ్ గా పనిచేశాడు. 1996 తరువాత బీసీ రిజర్వేషన్ కావడంతో అప్పటి నుంచి ఆయన పోటీ నుంచి తప్పుకున్నాడు. రాష్ట్ర మాజీ మంత్రులు ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి, కుందూరు జానారెడ్డి, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి లకు అనంగు అనుచరుడిగా ఉండడం, మంచి స్నేహంగా ఉండడంతో ఆయన వరుసగా సర్పంచ్ గెలుపొం ది, నేరేడుచర్లను అభివృద్ధి కీలకపాత్ర పోషించాడు. నేరేడుచర్లలో ఇళ్ల స్థలాలు మొదట ఆయన హయాంలోనే పంపిణీ చేశారు. పంచాయతీలో పేదలకు ఉద్యోగావకాశాలు కల్పించాడు. సుమారు 50 మంది దాకా ఆయన జీవనోపాధి కల్పించారు. నేరేడుచర్ల వ్యాపార రంగంగా అభివృద్ధి చెందడానికి మొదట్లో ఆయన చేసిన కృషి మరువలేనిది. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు, విద్యా, వ్యాపార వేత్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృ తదేహం నేడు మధ్యాహ్నం నేరేడుచర్లకు తీసుకురానున్నారు. ఆయన కుటుంబ సభ్యులు విదేశాలలో ఉండడంతో ఈనెల 6వ తేదీన నేరేడుచర్ల హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్

రెడ్డినేరేడుచర్ల, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య, మధ్య తరగతి ప్రజలకు లబ్ధిచేకూరేలా ఉందని బిజేపీ పార్టీ రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలతా రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రధాన కూడలి వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫ్లెక్సీకి బిజేపీ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యతరగతి, ఉద్యోగస్తుల జీవితాలను మెరుగుపరిచే విధంగా రూ.2 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు పన్ను రాయితీని పెంచిందన్నారు. రైతుల కోసం కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా పరిమితి రూ. 3 లక్షల నుంచి రూ. 4లక్షల వరకు పెంచి మూడు శాతం వడ్డీతో ఇవ్వడం జరిగిందన్నారు. ప్రధాన మంత్రి ధన్ ధ్యాన్య యోజన ద్వారా రూ.1.7 కోట్లకు పైగా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, రసాయన ఎరువుల కోసం రూ.33 వేల కోట్ల సబ్సిడీని ప్రకటించారని, 36 రకాల ప్రాణాంతక వ్యాధులకు వాడే ఔషదాలకు పన్ను రాయితీ కల్పించడం దేశ పురోగతికి తోడ్పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో బిజేపీ పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి. యువ మోర్చా అధ్యక్షులు కాల్వ సైదులు, నాయకులు మధు, రమేష్, శ్రీనివాసరెడ్డి, నారాయణ రెడ్డి, పూర్ణచంద్రరావు, పరమేశ్ రెడ్డి, నాగయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు



మేళ్లచెరువు ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా శ్రీహనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో, అనేక రకాల పుష్పాలతో అ లంకరణ, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాదవితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్,సుదర్శనం మోహన సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువు తిరునాళ్ల జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో శ్రద్ధ చూపాలి

మేళ్లచెరువు ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణం ఆవరణలో మంగళవారం శానిటేషన్, వివిధ అభివృద్ధి కార్యక్రమాల పనులను ఎంపిడివో ఖాజా అజ్గర్‌అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ మహాశివరాత్రి కళ్యాణోత్సవ, బ్రహోత్సవముల తిరునాళ్ల జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ అధికారులు, సిబ్బంది, ధర్మకర్తలు పాల్గొన్నారు.

## వెయ్యి గొంతులు, లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలి

చింతలపాలెం ( ప్రభాత వార్త) ఫిబ్రవరి 4



: ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో యస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలనీ డిమాండ్ తో వర్గీకరణ సాధనకై ఫిబ్రవరి 7న తలపెట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడానికి మాదిగ అనుబంధ సంఘాలు అన్ని ఏకమై కదం తొక్కాలని మంగళవారం హుజూర్నగర్ నియోజక వర్గ మాదిగ జర్నలిస్టుల ఫోరం ప్రధాన కార్యదర్శి గొల్లపూడి రాకేష్ కుమార్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సారథ్యంలో 30 ఏళ్ల మాదిగల ఆత్మగౌరవ పోరాటానికి అంతిమంగా జరుగుతున్న మాదిగల వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహాసభను మాదిగలందరూ ఐక్యంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఉద్యోగ సంఘాలు, జర్నలిస్టు మిత్రులు, ఎమ్మార్పీఎస్ విద్యార్థి విభాగం మండలంలో ఉన్న మాదిగ జాతి బిడ్డలంతా తమ సంకకు డప్పు వేసుకొని తప్పకుండా హాజరు కావాలని , మాదిగలు అధిక సంఖ్యలో హైదరాబాద్ కు తరలి, ప్రభుత్వాల కళ్ళు తెరిపించి సభను విజయవంతం చేయాలని కోరారు.

# హుజూర్ నగర్ వార్త

## కాంగ్రెస్ నాయకులు గంజి చంద్రమౌళికి పరామర్శ

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ పట్టణంలోని 3వ వార్డుకు చెందిన సీనియర్ కాంగ్రెస్, పద్మశాలీ సంఘం నాయకులు గంజి చంద్రమౌళి అనారోగ్యంతో బాధపడుతుండగా మంగళవారం పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని గతంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడంలో ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసి పార్టీ తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు ఉంటాయని, త్వరలో కోలుకొని క్రియాశీల రాజకీయాల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ జాయింట్ సెక్రటరీ ఎండి. అజీజ్ పాషా,నాయకులు సమ్మెట సుబ్రరాజు , జి శివ,అన్వర్,సైదులు,రియల్ ఎస్టేట్ నాయకులు వట్టికూటి శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.

## ఎంఆర్‌పిఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)



ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న లక్ష డప్పులు వేల గొంతులు సాంస్కృతిక కార్యక్రమానికి వెళ్లకుండా మంగళవారం ఉదయం పలువురు ఎంఆర్‌పిఎస్ నాయకులను అనుమతి లేదంటూ వారిని హుజూర్‌నగర్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు ఎంఆర్‌పిఎస్ నాయకులు మాట్లాడుతూ ఎంత మంది అడ్డువచ్చినా ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో సాధించడం ఖాయమని అన్నారు. ప్రజాస్వామ్యంలో సభలకు వెళుతున్న నాయకులను పోలీసులు అడ్డుకోవడం అప్రజాస్వామికం అన్నారు. అరెస్ట్ అయిన వారిలో ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు చింతిర్యాల నాగయ్య,మాజీ కౌన్సిలర్ కస్తాల శ్రావణ్,మంద నాగరాజు,టిఎంఆర్‌పిఎస్ నాయకులు మేళ్లచెరువు ముక్కంటి,టిఎంఆర్‌పిఎస్ నాయకులు కస్తాల సైదులు,రెడపంగు రాము,కస్తాల రవి,ఎడవెల్లి వీరబాబు,బండారు శంకర్ తదితరులున్నారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల వేలం - రూ.7.44 లక్షల ఆదాయం

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో గతంలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ 36 వాహనాలను మంగళవారం జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.లక్ష్మనాయక్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో వాహనాల ధర ప్రభుత్వం రూ.2 .51 లక్షలుగా నిర్ణయించగా వేలంలో జిఎస్‌టితో కలిపి రూ.7.44 లక్షలు ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. ఈ వేలంపాటలో ఎక్సైజ్ సిఐ జి.నాగార్జునరెడ్డి,ఎస్ఐ జగన్‌మోహన్‌రెడ్డి,సిబ్బంది వేలంపాట వ్యక్తులు పాల్గొన్నారు.

# రైతులపై కపట ప్రేమ బహిర్గతం

రాజాపేట, ఫిబ్రవరి 4

కాలేశ్వరం 15వ, ప్రాజెక్టు ద్వారా మండలంలోని అన్ని గొలుసు కట్టు చెరువులను నీటితో నింపి సాగునీరు ఇస్తామని ఎన్నికల ముందు తర్వాత హామీ ఇచ్చి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పట్టించుకోకపోవడంతో రాజపేట మండల రైతులపై ఉన్న కపట ప్రేమ బహిర్గతమైందని రాజపేట మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్ అన్నారు. మంగళవారం రాజాపేట మండలం పుట్టగూడెం, కొండ్రెడ్డి చెరువు, ముల్లగూడెం ప్రాంతాలలోని చెరువులను గౌరవ అధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు జేఏసీ సభ్యులు రైతులతో కలిసి సందర్శించిన అనంతరం మాట్లాడారు. రెండు వారాలకు పైగా



నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం, స్పందించకపోవడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. పార్టీలకతీతంగా రాజపేట మండలంలోని రైతులు,ప్రజలు నమ్మకంతో బీర్ల ఐలయ్యకు అధిక సంఖ్యలో ఓటేసారని గుర్తు చేశారు. నమ్మకాన్ని వమ్ముకు చేయొద్దు అన్నారు.




# పాతగుట్టలో అత్యంత వైభవంగా జరుగుతున్న స్వామి వారి అధ్యయనోత్సవాలు

## -అధికసంఖ్యలో స్వామి వారి దర్శించి తరించిన భక్తజనం



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానం అనుబంధ అనుబంధ ఆలయమైన పాతగుట్ట నందు ఈ నెల 3వ తేదీ నుంచి శ్రీస్వామి వారి అధ్యయనోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ అధ్యయనోత్సవాలు ఈ నెల 6వ తేదీ వరకు జరగనున్నాయి. కాగా మంగళవారం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం



పురప్పాట్టు సేవ, తిరుమంజనం, దివ్య ప్రబంధ సేవాకాలం, తదితర పూజా క్రతువులను శ్రీపాంచరాత్రాగము రీత్యా ప్రధానార్చకులు, ఉపప్రధానార్చకులు, వేదపండితులు, పారాయణీకులు, అత్యంత వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా సాయంకాలం శ్రీస్వామి వారి నిత్యారాధనల అనంతరం పురప్పాట్టు సేవ దివ్యప్రబంధ సేవాకాలం పారాయణీకులు పారాయణం గావించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింమామూర్తి, కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు, ఉపకార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు.

# మృతురాలి కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం

రాజాపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



రాజాపేట గ్రామం లో ఇటీవల మృతి చెందిన కోయ లచ్చమ్మ కుటుంబనికి జై శ్రీరాం ఫౌండేషన్ 5000 మంగళవారం ఆర్థిక సాయం చేశారు. కుటుంబాన్ని పరామర్శించారు. దీంతో ఇప్పటివరకు 150 మృతుల కుటుంబాల వారికి జై శ్రీరాం ఫౌండేషన్ ఆర్థిక సాయం చేసి పరామర్శించారు. ఈ సందర్భంగా జైశ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ సభ్యులందరి సహకారంతో పేద కుటుంబాల వారికి సాయం చేశామన్నారు. ఈ కార్యక్రమం లో గాండ్ల నర్సింగ రావు, చిగుళ్ల బిరయ్య, సంగం మధు,సాధనబోయిన శంకర్, ఎక్కలదేవి శ్రీహరి, రంగల్ల శ్రీనివాస్, పెద్దోళ్ల ప్రభాకర్, కోయ మధు, పెద్దోళ్ల కర్ణాకర్, కోయ రాజు , సగ్గు ఆంజనేయులు కోయ జాన్,బాబు, మల్లేష్, బాబు, గణేష్, కుమార్,కమలాకర్, కాలనీ వాసులు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రథసప్తమి రోజున రథం పూజలు

మునగాల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

రథసప్తమిని పురస్కరించుకొని మునగాల మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన రథంకు పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయం కు మునగాల గ్రామ మాజీ సర్పంచ్ దేవరం. వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం కుమార్తె అల్లుడు గజ్జెల అనూష సంతోష్ రెడ్డి మనవడు రిషిక్ రెడ్డి రూ 1,50,000 విలువ చేసే రథంను దేవాలయాలకు ఇచ్చినట్లు తెలిపారు రథసప్తమి సందర్భంగా తయారు చేసినటువంటి రథంను పూజ అనంతరం దాతలు దేవాలయ కమిటీకి అప్పగించడం జరిగిందన్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా దాతల సహకారం అభినందనీయం అన్నారు . రథంలో దేవుని ఊరేగింపు కార్యక్రమం చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తూముల వీరస్వామి కార్యదర్శి గంధం అంజయ్య మరియు ఉప్పుల జానకి రెడ్డి,శర్మ ,వేట సైదారావు ,పివిడి ప్రసాద్ ,ఎల్వి ప్రసాద్ ,పోటు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జిల్లా అధ్యక్షుని పుట్టినరోజు వేడుకలు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు డా॥నాగం వర్షిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా నార్కట్‌పల్లి మండల భాజపా ఆధ్వర్యంలో ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాల్వాయి భాస్కరరావు, మునుకుంట్ల గణేష్ ,నడింపల్లి శ్రవణ్ కుమార్ ,మేడబోయిన శ్రీనివాస్, తరాల శ్రీనివాస్, వడ్డెగోని రామలింగం, మండల నాయకులు మేడి గణేష్, రూపాని సత్తయ్య, ఏర్పుల పరమేష్ , బిల్లకంటి శ్రీకాంత్, బెక్కంటి గణేష్, కొత్త మహేష్, పాలకూరి రమేష్ ,వాల్మీకి విక్రం ,రావుల తిరుమలేష్, బోల్లేద్దు రామలింగం, పానుగుల శివ, ఉండ్రాతి అంజి, శివ, పుట్టపాక శివ, కట్ట ప్రవీణ్ రెడ్డి ,దినేష్, శివ, పుల్లెంల సాయి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి మాదిగలు రుణపడి ఉంటారు

నడిగూడెం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

30 సంవత్సరాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్గీకరణ చేయడానికి ఎస్సీ వర్గీకరణ కమిటీకి నాయకత్వం వహించిన మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి అందుకు సహకరించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి యావత్ మాదిగ జాతి రుణపడి ఉంటుందని అన్నారు, వర్గీకరణ విషయంలో దూరదృష్టి కలిగిన మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి కమిటీ చైర్మన్గా ఉండడం మూలంగానే ఇది సాధ్యమైందని ఇట్టి చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకున్న కాంగ్రెస్ పార్టీకి మాదిగ జాతి ఎన్నంటి ఉంటుందని నడిగూడెం మండల మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి మాదిగలు రుణపడి ఉంటారు

నడిగూడెం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

30 సంవత్సరాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్గీకరణ చేయడానికి ఎస్సీ వర్గీకరణ కమిటీకి నాయకత్వం వహించిన మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి అందుకు సహకరించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి యావత్ మాదిగ జాతి రుణపడి ఉంటుందని అన్నారు, వర్గీకరణ విషయంలో దూరదృష్టి కలిగిన మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి కమిటీ చైర్మన్గా ఉండడం మూలంగానే ఇది సాధ్యమైందని ఇట్టి చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకున్న కాంగ్రెస్ పార్టీకి మాదిగ జాతి ఎన్నంటి ఉంటుందని నడిగూడెం మండల మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు.

# ఇన్ఫార్మర్ నెపంతో ఇద్దరు గిరిజనుల హత్య

చర్ల : ఫిబ్రవరి 4 ( ప్రభాతవార్త )

చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా తెర్రం పోలీస్ స్టేషన్ పరిధిలోని బుడ్గి చెరువు గ్రామానికి చెందిన ఇద్దరు గిరిజనులను పోలీస్ ఇన్ఫార్మర్ నెపంతో మావోయిస్టులు హత్యచేసారు

# చెర్వుగట్టులో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



చెర్వుగట్టు శ్రీపార్వతిజడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు బిఆరెస్ పార్టీనాయకులు. మాజీ ఎంపిటిసి, దేవస్థానం మాజి చైర్మన్, సర్పంచ్ మేకల రాజిరెడ్డి, స్థానిక నాయకులు కమ్మంపాటి వెంకటయ్యగౌడ్, రేగట్టే శంకర్ రెడ్డి, మేకల కరుణాకర్ రెడ్డి, చీర మల్లేష్, బాలం బీక్షం ,మచ్చ లింగయ్య,దెందే శంకర్, దొడ్డి నర్సింహా, దాసోజు నర్సింహాచారి, హరిశంకర్, గుంటీ నరేష్, పానుగుళ్ల శంకర్ , వనం మోహన్ , కట్ట భిక్షం, మోటె శంకర్ ,గౌరిదేవి నర్సింహ్మా, వనం లింగయ్య, మోటె నాగరాజు, దండు లింగారెడ్డి, గుంటి నరేష్,బాలం నాగరాజు, కట్ట రాంబాబు, దొడ్డి ముత్తయ్య శంకరాచారి,మల్లేష్, నరేష్ తదితరులుస్వామి వారిపూజలోపాల్గొని జాతరకు వచ్చే భక్తుల కోరికలు తీరాలని బిఆర్ఎస్ పార్టీ తరుపున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు విరాళం

సత్తుపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

సత్తుపల్లి మున్సిపాలిటీలోని ద్వారకాపురి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు ముందుకొచ్చి ఆలయ కమిటీ బాధ్యులకు విరాళాలు అందిస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం ఆలయ కమిటీ బాధ్యులకు గరిడేపల్లి నాగార్జున భార్య వెంకటేశ్వరమ్మ చిరంజీవులు సాయి మణికంఠ అపర్ణ ( స్వర్గీయ అన్నపూర్ణ జ్ఞాపకార్థం ) వీరయ్య కుటుంబ సభ్యులు ఆలయ నిర్మాణానికి రూ58,116 లు విరాళంగా సమర్పించారు. అదేవిధంగా ఆలయం లోని గర్భాలయంలో స్వామి వారి పాదాలు కింద రాతి పీఠం ఏర్పాటు చేసేందుకు రూ25,116 లు విరాళాన్ని అనుమోలు సురేష్ కుమార్ దంపతులు ఆలయ కమిటీ సభ్యులకు అందేయడం జరిగింది.

## నులిపురుగుల నివారణ పై అవగాహన

*తిరుమలగిరి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త.*

ఈ నెల 10వ తేదీన నిర్వహించే జాతీయ నులి పురుగులు నివారణ కార్యక్రమం గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిరుమలగిరి యందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి డాక్టర్ మల్లెల వందన పాల్గొని మాట్లాడారు అరోగ్య సిబ్బందికి, ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్లకు, ఆశ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు 1నుండి 19 సంత్సరాలా పిల్లలలో ఎక్కువగా పరాన్న జీవి ద్వారా సంక్రమించే నులి పురుగులు, కోంకి పురుగులు, ఏలిక పాముల నివారణ కోరకు 1నుండి 2సంత్సరాల పిల్లలకు సగం మాత్ర, 2నుండి 19సంత్సరాల పిల్లలకు అల్బెండ జోల్ 400 మాత్రలు అన్ని ప్రభత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రంలో



ఈ మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు.వ్యక్తీ గత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో , ఎంఈఓ శాంతయ్య , ,సూపర్ వైజర్ స్వరూప కుమారి,పల్లె దవాఖానా డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది,ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రథసప్తమి వేడుకలు



*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

సూర్య భగవానుని ఆశీస్సులు ప్రజలందరిపై వుండాలని వేదాంత భజనమందిరం చైర్మన్ రాచర్ల వెంకటేశ్వర రావు అన్నారు. మంగళవారం బొడ్రాయి బజార్ వేదాంత భజనమందిరం వద్ద రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సూర్యప్రభ వాహనంపై శ్రీ రామచంద్ర స్వామిని పూలతో అలంకరణ చేసి పూజలు నిర్వహించి, ఆదిత్య హృదయం స్తోత్రం పఠించారు. సూర్య భగవానుకిని నైవేద్యం సమర్పించి, భక్తులకు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు ధరూరి సింగరాచార్యులు మాట్లాడుతూ సూర్య భగవానుడు ఉత్తరాయణం లో ప్రవేశించి తన తీక్షనతను లోకానికి చూపిస్తాడని, వేసవికాలం ప్రారంభం జరుగుతుందని, సూర్యుని ప్రతాపంతో ఎండలు మండిపోయినా తరువాత చల్లని వర్షాలు పడి పంటలు పండి రైతులు సంతోషంగా వుంటారని అన్నారు. పూజా కార్యక్రమాలలో అర్చకులు రాఘవాచార్యులు, రామానుజా చార్యులు పాల్గొన్నారు.అనంతరం సూర్యప్రభ వాహనంపై శ్రీరాముని శోభాయాత్ర ను కోలాట భజనలతో పట్టణ వీధులలో కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి నకరికంటి నాగరాజు, కోశాధికారి సోమ సుమన్, చల్లా సత్యనారాయణ, సందీప్, చిల్లంచర్ల సోమేష్, గోరంట్ల సందీప్ వుద్ద శ్రీనివాస్, సోమ రాజా, చిత్తలూరి శ్రీధర్, ఒరాగాని వెంకటరత్నం రెడ్డి, శీలా శంకర్, ప్రేమలత, హేమలత, మోనిక, రమ, స్వాతి, బిందు, కళ్యాణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు తడకలుగా కాంగ్రెస్ కులగణన సర్వే

### - టీబీజీకేఎస్ నేతలు కాపు కృష్ణ, కూసన వీరభద్రం

*కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త:*

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ గారు. సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రంలు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగలనా తప్పుడు తడకలుగా ఉంది. ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెట్టి క్యాబినెట్ సమావేశం నిర్వహించడంతో చారిత్రాత్మక ప్రకటన ఉంటుంది బీసీలకు న్యాయం జరుగుతుంది అనుకున్నాం.గతంలో మా బిఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేసినప్పుడు రేవంత్ రెడ్డి తెలివి ఉన్న వాళ్ళు ఎవరైనా సర్వేలో పాల్గొంటారా అని మాట్లాడారు.ఇప్పుడు సర్వే నిర్వహించి 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తారని అనుకున్నాం. గతంలో 61 శాతం ఉన్న బీసీలను తప్పుడు లెక్కలతో 56 శాతం అని మాత్రమే అని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం జరుగుతుంది. ఎస్సీ,ఎస్టీ, బీసీ తగ్గారని అగ్ర కులస్తుల పెరిగారని చెప్పడం ఎంతవరకు న్యాయం.అప్పటి సముగ్ర కుటుంబ సర్వేను చేసింది కూడా ప్రభుత్వమే చేసింది. బిఆర్ఎస్ ప్రభుత్వమే సాధికారికంగా చేసింది. సమగ్ర కుటుంబ సర్వే అధికారికంగా వెబ్సైట్లో పెట్టడం జరిగింది.ఆరోజు ఒక్కరోజులోనే ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు తీసుకోవడం జరిగింది. మూడు కోట్ల అరవై ఎనిమిది లక్షల మంది ఈ సర్వేలో పాల్గొని వారి వివరాలు తెలిపారు.ఆనాడు సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 51 శాతం హిందూ బీసీలు ఉంటే 10 శాతం ముస్లిం బీసీలు కలుపుకుంటే 61 శాతం ఉండేవారు. 2014 రాష్ట్రంలో ఉన్న 51 శాతం మంది బీసీలు 2024లో 46 శాతానికి ఎట్లా తగ్గిందని ప్రతి ఒక్క బీసీ బిడ్డలు అడుగుతున్నారు.అనాడు 2014లో కోటి 85 లక్షల 61 వేల మంది ఉంటే నేడు 2024లో ఏట్లా 21 లక్షలు తగ్గి కోటి 64 లక్షలకు కుదించపడ్డది. పదేండ్ల తర్వతా బిసి జనాభా ఏవిధంగా తగ్గుతుంది.కాంగ్రెస్ పార్టీ చేసిన ఈ సర్వే ను తగలబెట్టమని కాంగ్రెస్ ఎమ్మెల్సీలు నాయకులు అంటున్నారు.ఈ రోజు ప్రభుత్వం శాసన సభలో పెట్టిన సమాచారంలో బీసీ సోదరులను మభ్య పెట్టడానికి చేస్తున్న ప్రయత్నం. 42 శాతం బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్ల బిల్లు తెస్తారు అనుకున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వంపైన రాష్ట్ర ప్రజలకు నమ్మకం లేదు. ఏదో ఒకటి చేసి స్థానిక సంస్థల్లో గెలుపొందాలన్నా దురాశతో ప్రజలకు ఏమీ లబ్ధి చేకూర్చకపోయినా ఏదో లబ్ధి చేస్తామని ప్రయత్నం చేస్తూ ప్రజల ముందు బొక్క బోర్ల పడటం జరుగుతుంది. ఇటువంటి రాజకీయ ఎత్తుగడలు చేస్తూ ప్రజల్ని మభ్య పెట్టే వారికి రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో బుద్ధి చెప్పాలని కోరడం జరుగుతుంది.

## అభివృద్ధి ప్రధాతకు ఆత్మీయ సన్మానం

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*

పదవిలో ఉన్నంత కాలం వార్డు అభివృద్ధికి తోడ్పాటును అందించి పదవి విరమణ పొందిన సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్‌కు సన్మానం చేశారు. మున్సిపల్ పాలకవర్గం పదవీ కాలం ముగియడంతో వార్డులోని 70 మంది సభ్యులు, బూడిదగడ్డ మసీద్ కమిటీ సదర్ కమిటీ సభ్యులు సన్మానించారు. తన పదవికి వన్నె తెచ్చిన వ్యక్తి దామోదర్ అని ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జమీరుద్దీన్, సర్వర్, జహంగీర్, మొయినుద్దీన్, జమీర్ అహ్మద్, షఫీయుద్దీన్, బషీర్, ఖాజా, రఫీ, అజీజ్, రహీం, ఉమర్, యాకూబ్‌ల పాల్గొన్నారు.



## జెడ్పి సీఈవో తో కలిసి మొక్కను నాటిన విశ్వామిత్ర చౌహాన్

*చుంచుపల్లి, ఫిబ్రవరి 4 - ప్రభాతవార్త:*

పర్యావరణ పరిరక్షణకై వాక్ ఫర్ ట్రీస్ అనే కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటు తున్న చిన్నారి మూడు విశ్వామిత్ర చౌహాన్ జెడ్పి సీఈవో నాగలక్ష్మీతో కలిసి ఐ డి ఓ సి కార్యాలయపు ప్రాంగణంలో మామిడి మొక్కలు నాటారు. చిన్నారికి మొక్కల పట్ల ఉన్న ఆసక్తి పర్యావరణ పరిరక్షణ కోసం తనవంతు బాధ్యతగా చేస్తున్న కృషి నిజంగా గొప్పదని ప్రతి ఒక్కరు చిన్నారిని ఆదర్శంగా చేసుకుని మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు పర్యావరణ రక్షణ మన అందరి రక్షణ అని అన్నారు భావితరాలకు ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టి మొక్కలు నాటాలని అన్నారు.



# సూర్యాపేట వార్త



## అరెస్టయినా మాజీ సర్పంచులు

*తిరుమలగిరి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ధర్నా కార్యక్రమాం ఉండగా తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామ సర్పంచులను తిరుమలగిరి పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించినారు ఈ అక్రమ అరెస్టును ఖండిస్తూ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంకెపల్లి రఘునందన్ రెడ్డి మరియు వివిధ గ్రామ మాజీ సర్పంచులు ఆకుల వీరయ్య దేవా రవి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కందుకూరి బాబు, శ్రీనివాస్ , నాగరాజు ,రవి ,యాదగిరి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పై చేసిన ఆరోపణలు అర్థరహితం

*. నూతనకల్... ఫిబ్రవరి 4 ప్రభాతవార్త..*



నియోజక వర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ పై కొంతమంది కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తుంగతుర్తి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు బంటు బద్రి. అన్నారు మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ. సోమవారం మోత్కూర్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశం ఎవరి ప్రయోజనాలు కోసం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రశ్నించారు.52,000 వేల ఓట్ల మెజార్టీతోగెలిపించామని సంకలు గుద్దుకొని చివరికి కాంగ్రెస్ పార్టీనీ నేతలూ ఎటు వైపు తీసుకెళ్లననే ఆలోచన విధానంతో ఈ దొంగ సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందో ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎమ్మెల్యే సామెల్ ఏనాడైనా ఒక్క మాట అయినా అన్నాడా ? చెప్పాలన్నారు.ఈరోజు ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నిక కాబడిన శాసనసభ్యులు మందుల సామేల్ నిరంతరం ప్రజల మధ్య తిరుగుతూ నియోజకవర్గ అభివృద్ధికి సుమారు 1300 కోట్లను తీసుకువచ్చి ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేయడమే ఆయన తప్ప అని అన్నారు. వెనుకబడిన నియోజకవర్గం ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి చేస్తున్నందుకా ఎమ్మెల్యే పై మానసిక దాడికి దిగుతున్నారని అన్నారు.ఒక్కరిద్దరి ప్రయోజనాల కోసం ఈ మీటింగులు పెట్టినంతమాత్రాన కాంగ్రెస్ పార్టీ విలువలు పెరుగుతాయా అని అన్నారు. మందుల సామేల్ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయడానికి వారిని వారి కుటుంబ సభ్యులను బదనాం చేయడానికి చేస్తున్న ఈ ప్రయత్నాన్ని కాంగ్రెస్ శ్రేణులు నిశ్చితంగా గమనిస్తున్నారని పేర్కొన్నారు. .రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని మన ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా ఏర్పాటుచేసిన సమావేశాన్ని పూర్తిగా ఖండిస్తున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎండిఓ

*గుండాల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :*

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉందని ఎండిఓ దేవేందర్ రావు అన్నారు. మంగళవారం ఆయన గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు .టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఉపాధ్యాయుల ఫోటోలు, ఉపాధ్యాయ నాయకుల ఫోటోలు ,ఫ్లెక్సీలు ,క్యాలెండర్లు ,డోర్ పోస్టర్లు ఎక్కడ కనిపించినా వెంటనే తొలగించి ఎలక్షన్ కోడ్ అనుకూలంగా మిగతా సిబ్బంది సహకరించాలని అన్నారు.



# కన్నుల పండుగగా శ్రీశ్రీశ్రీ భద్రావతి భావనారుషిల కల్యాణోత్సవాలు

*చౌటుప్పల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*

చౌటుపన్పల్‌లోని శ్రీశ్రీశ్రీ మార్కండేయ దేవస్థానంలో 39వ వార్షిక బ్రహ్మోత్సవాలు, శ్రీశ్రీశ్రీ భద్రావతీదేవి భావనారుషి స్వామి వారి కల్యాణ మహోత్సవ వేడుకల్లో భాగంగా మంగళశారం శ్రీశ్రీశ్రీ భద్రావతి దేవి భావనారుషి స్వామి వార్ల కల్యాణ వేడుకలను కడుకమనీయంగా నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు గోశిక నర్సింహా-వెంకటలక్ష్మీ, ప్రధాన కార్యదర్శి గోశిక బావనారుషి-దివ్య దంపతులచే వేలాది మంది భక్త జనుల జయజయ ధ్వనుల మధ్య వేద పండితులు గంజి నర్సింహులు కల్యాణం నిర్వహించారు. కల్యాణోత్సవాల సందర్భంగా గోశిక కృష్ణ-పద్మల కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. ఉత్సవాల్లో నాట్య కళాభారతి కూచిపుడి నాట్యలయం ఆధ్వర్యంలో చిన్నారుల నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ఉత్సవాలకు ముఖ్య అతిధులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, బొడిగె బాలక్రిష్ణగౌడ్, తాడూరి శిరీష పరమేష్, సీతారామచంద్ర స్వామి ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళిలతో పాటు ఆలయ ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం, ఉపాధ్యక్షులు బడుగు సుజాత నర్సింహా, సహాయ కార్యదర్శి వనం హరిక్రిష్ణ, కోశాధికారి సుంచు రాజు, గోశిక పూర్ణచందర్, రుద్ర యాదగిరి, పాపని రామకృష్ణ, అప్పం జనార్ధన్, నోముల శ్రీలత రఘునాథ్, ధర్మకర్తలు కందగట్ల భిక్షపతి, బడుగు మాణిక్యం, బడుగు లక్ష్మయ్య, చిక్క నర్సింహా,



గోశిక అంజయ్య, బడుగు శ్రీరాములు, గోవిక విఠలేశ్వర్, గుర్రం వెంకటేశం, గోశిక స్వామి, బాల్యం వెంకటాచలపతి, గోశిక కరుణాకర్, వనం ధనుంజయ్య, గుర్రం పాండురంగం, బడుగు ప్రకాష్; బడుగు బాలరాజు, గోశిక పురుషోత్తం, గోశిక బాలరాజు, భాస్కర్, వనం భాస్కర్, బాలనర్సింహా, గోశిక వినయ్‌కుమార్, బత్తుల యశ్వంత్, సుధాకర్, రాజు, నర్సింహా, బడుగు సావిత్రి, కోనం వినోద, గోశిక రవి, బడుగు కృష్ణ, గుర్రం నర్సింహా, అంజయ్య, ఆనంద్, ధనుంజయ్య, ప్రభాకర్, నర్సింహా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల సంక్షేమం దిశగా కేంద్ర బడ్జెట్

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :*

దేశంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమం సాధించే దిశగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షుడు అంబళ్ల నరేష్ గౌడ్ అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని అడ్డరోడ్ ( ఇందిరా చౌక్ ) వద్ద మంగళవారం బడ్జెట్ ను స్వాగతిస్తూ,హర్షిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి నియోజకవర్గ బిజెపి నాయకులతో కలిసి పాలాభి షేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బడ్జెట్ ను రాష్ట్ర కాంగ్రెస్ నేతలు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వ నేతలు ముం దు ఇచ్చిన హామీలను నెరవేర్చా లని కోరారు. కేంద్ర బడ్జెట్ సకల జనుల సంక్షేమాన్ని కోరుకుంటుం దని అవగాహన లేకుండా విమ ర్శలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ



కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంగసాని నారపరెడ్డి, మఠంపల్లి మండల అధ్యక్షులు బొమ్మన బోయిన వెంకట శివ, జిల్లా నాయకులు దేనుమకొండ రామరాజు, కొండ హరీష్ ఇంటి రవి, వల్లపు దాసు గోపి బత్తుల ఉపేందర్, పురాణం గోపి, యుగంధర్ జెనెగల శ్రీనివాస్ గౌడ్, వీరయ్య, తుల్జా నాయక్, సైదా నాయక్, గంగినేని రామకృష్ణ, లలితమ్మ, చిట్టి పోతుల భద్రమ్మ, గోడూరి బ్రహ్మచారి, నాగు నాయక్, మంద శ్రీకాంత్, పి ప్రభాకర్ మామిడి సుధీర్, శౌరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# పెంచికల్ దిన్న మాజీ సర్పంచ్ నరసింహారావు మృతి

*నేరేడుచర్ల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న మాజీసర్పంచ్ విరపనేనినరసింహారావు మంగళ వారం మృతి చెందారు, ఆయన పెంచికల్ దిన్న గ్రామ సర్పంచ్ గా 1987 నుండి 1995 వరకు పనిచేశారు, ఆయన పదవీకాలంలో చేసిన నిర్మాణత్మాక సేవలు నెటికి ప్రజల హృదయాల్లో చిరస్మర చెదరని జ్ఞాపకాలు గా నిలిచాయి, గ్రామానికి అందించిన నాణ్యమైన పనివిధానం రేపటి భవిష్యత్ తరాలకు మార్గదర్శకులుగా నిలిచిపోయారని గుర్తు చేసుకొంటూ పెంచికల్ దీన్నే గ్రామ పంచాయతీ యువకులు గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు

# ఆశ వర్కర్లకి వెయిటేజ్ మార్కులు కలపాలి

*గరిడేపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*

ఆశా వర్కర్లకు వెయిటేజ్ మార్కులు కలపాలని సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకూబ్ కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మండాది ఉమా అధ్యక్షతన జరిగిన ఆశ వర్కర్ల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారికి వేతనం 26 వేలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఆశా వర్కర్ల ను క్రమబద్ధీకరిస్తానని హామీ ఇచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసి ఏడాది అవుతున్న అతిగతి లేకుండా పోయిందని అన్నారు. ఆశా వర్కర్లకు సర్వే చేసినందుకుగాను సంబంధిత బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పోలేపల్లి బువ్వమ్మ, కడప నాగమణి ,జయమ్మ, సుధా, ప్రమీల, భవాని, వెంకటమ్మ, సుజాత, అశ్విని, ఉమా, పద్మ తదితరులు పాల్గొన్నారు



# నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయండ

*హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:*



జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ఈ నెల 10 న నిర్వహించనున్నామని, దీన్ని విజయవంతం చేయాలని హుజూర్ నగర్ మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ కోరారు. మంగళవారం స్థానిక ఎంపిపి కార్యాలయంలో మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తల కు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పిల్లలు పోషక ఆహార లోపం , రక్తహీనతతో మందకోడిగా ఉంటారని చెప్పారు . వారికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు ఏడాది వయస్సు నుంచి 19 ఏళ్ల వయసు ఉన్న చిన్నారులు, యువతకు ఈ నెల 10 న ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలను పంపిణీ చేయనున్నట్లు డాక్టర్ తెలిపారు. సమావేశంలో సిహెచ్ వో పద్మ, పిహెచ్ఎన్ వో నూర్జహాన్ బేగం, వైద్య సిబ్బంది, అంగన్వాడి , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలోని పోస్టుల ఖాళీలను భర్తీ చేయాలని డి. ఎం. హెచ్. ఓ. కు వినతి.

రాజపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్తాజా

ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో కలిసి మారుమూల గ్రామాల పరిస్థితిని వివరించి హాస్పిటల్ లో ఉండాల్సిన స్టాఫ్ ని వెంటనే నియమించాలని కోరుతూ మంగళవారం గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. , 24 గంటల అత్యవసర వైద్య సేవలను అందించాలని, గర్భిణీ స్త్రీ లకు ఇబ్బంది కలగకుండా మహిళా డాక్టర్ ని నియమించాలని కోరారు. అవకాశం ఉంటే గతంలో హాస్పిటల్ లో పని చేసిన డా. భారత్ కుమార్ సేవలను కొనసాగించాలన్నారు ,మండలం లోని అన్ని గ్రామలలో సబ్ సెంటర్ల సేవలు ప్రతిరోజు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల ప్రజలు పాల్గొన్నారు.




# ఘనంగా నాగం వర్షిత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*చౌటుప్పల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా రెండో సారి నియమితులైన నాగం వర్షిత్‌రెడ్డి మంగళవారం జిల్లా సరిహద్దులోని శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రారావులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనం అందించిన అనంతరం పెద్ద సంఖ్యలో బిజెపి శ్రేణుల మధ్య నాగం వర్షిత్‌రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకోగా, షాలువాలు, గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దూడల భిక్షం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, భాస్కర్, అశోక్, కడారి కల్పన, రామనగోని శంకర్, మునగాల తిరుపతిరెడ్డి, చినుకని మల్లేశం, కంది లక్ష్మారెడ్డి, బత్తుల జంగయ్య, దాసోజు భిక్షమాచారి, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, వనం ధనుంజయ్య, కడవేరు పాండు, మిర్యాల రవి, కడారి ఐలయ్య, నందగిరి వెంకటేశం, ప్రభాకర్‌రెడ్డి, చింతల ఎల్లేశం, పందుల శరత్, సిలివేరు భాస్కర్, అంతటి శివ, పల్లె వెంకటేశం, తోకల సాయి, గౌతమ్, శివ, వినయ్, పవన్, సంతోష్, సాయి, వెంకటేశం, సురేష్, కార్తీక్ తదితరులున్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*



పేద ప్రజలకు ఆపదక సమయంలో వరప్రసాదం ముఖ్యమంత్రి సహాయ నిధి అని మాజీ సర్పంచు దోనూరి జైపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన కొల్లూరి పద్మకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన రూ.31 వేల చెక్కును మంగళవారం బాదిత కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సుర్వి ముత్యాలు, ఐఎన్‌టియుసి మండల అధ్యక్షులు దౌల గణేష్, కేసాని రాజు, సుర్వి నరేష్, దౌల నవీన్, మేకల సత్తయ్య తదితరులున్నారు.

# బెల్టు షాపులపై పోలీసుల మెరుపు దాడులు

*చౌటుప్పల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి రోడ్డులో అక్రమంగా బెల్టు షాపులో మద్యం విక్రయిస్తున్న ఇంటిపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు సిఐ నమ్మదకుమార్ ఆదేశాల మేరకు తంగడపల్లి రోడ్డులో గల అంతటి అండాలు ఇంటిపై దాడులు నిర్వహించగా అక్రమంగా నిల్వ చేసిన 3 ఓసి ఫుల్ బాటిల్స్, ఆరు కెఎఫ్ లైట్ బీర్లు స్వాదీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో అన్ని రంగాల, వర్గాల ప్రజలకు అనుకూలమైన బడ్జెట్ అందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ మంగళవారం బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని వినాయక చౌరస్తాలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన సాధారణ బడ్జెట్లో దేశ అభివృద్ధి పరంగా ఆర్థికంగా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చే బడ్జెట్ అని గ్రామాల్లో ఉండే రైతులకు మొదలుకొని నగరంలో ఉండే వ్యాపారులు ప్రజలకు రక్షణ రంగానికి క్రీడాకారులకు, విద్యా, వైద్య, శిశు సంక్షేమం, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బడ్జెట్ అందించిన ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి, ప్రధాని నరేంద్ర మోడీకి ప్రజలు రుణపడి



ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జన్నంపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి,పట్నం శ్రీను,మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ మాయ దశరథ,పడమటి జగన్ మోహన్ రెడ్డి,సీనియర్ నాయకులు చందుపట్ల వెంకటేశ్వర్లు,నీలం రమేష్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ కోళ్ల బిక్షపతి,మాజీ కౌన్సిలర్లు ఉదయగిరి విజయ్ కుమార్, నల్లమాస సుమ,చిట్టిప్రోలు శ్రీధర్,నాగెల్లి శ్రీనివాస్ రెడ్డి ,మహమూద్,రామకృష్ణ,కిషన్ జీ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# 'మన పాఠశాల గేయం'

పాఠశాల నేర్పేది చదువొక్కటే కాదురా
బాలల భవితకు బాటలు వేసే బంగారు తోటరా
చదువూ, క్రమశిక్షణ సమపాళలో రంగరించి
బాలల భవితను కోరునదే ... పాఠశాల
॥పాఠశాల॥
మంచి మిత్రులనిచ్చేది – మానవతను పెంచేది
సభ్యత, సంస్కారం ఉండేలా చేయునదే పాఠశాల
॥పాఠశాల॥
పెద్దలనూ గౌరవంగ పిన్నలను ప్రేమతోడ
మెలుగుమనీ నేర్పునదే ... పాఠశాల
॥పాఠశాల॥
అవినీతిని ఎదిరించి ధైర్యమును కలిగింది
అన్యాయమును తుంచమని నేర్పేదే పాఠశాల
॥పాఠశాల॥
సత్యాల్ని విడమరచి చెప్పి
ధర్మం పాటించేలా చూచునదే .. పాఠశాల
॥పాఠశాల॥
బాధలను తట్టుకుని కష్టాలను ఎదుర్కొని
మంచివైపు అడుగువేసే శక్తిని మనలో పెంచునదే .. పాఠశాల
॥పాఠశాల॥
ఐకమత్యమే బలమని సమైక్యతతో మెలగుమని
మనసులో శాంతిఇక బీజం వేసి మన ప్రశాంతతను కోరునదే పాఠశాల.

బీ.నాగలక్ష్మి,
టీజీటీ తెలుగు,
సూర్యాపేట జిల్లా.

# షిరిడి సాయి మందిరం లో ఘనంగా రథసప్తమి వేడుకలు

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్లువరి 4, ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ పట్టణంలోని శిరిడి సాయిబాబా మందిరం లో మంగళవారం రథసప్తమి సంద ర్భంగా సూర్య నారాయణ హోమంతో పాటు ప్రత్యేకంగా పా లు పొంగించి ఆదిత్య హృదయ పారాయణం విశేషముగా 11 సార్లు, అలాగే విష్ణు సాహస్ర నామం,మహిళలచే పారాయణ కార్యక్రమం నిర్వహించారు. భీమయ్య శాస్త్రి ఆధ్వర్యంలో పారాయణ పూజా కార్యక్రమా లు, తదుపరి స్వామి వారికి మహా నివేదన చేసి భక్తులకు తీర్థ ప్రసాదములు అందచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు త్రిపుర మళ్లఅంజయ్య, సెక్రటరీ ఓరుగంటి నాగేశ్వరరావు, కోశాధి కారి తోడుపునూరి శేఖర్, వూరే వెంకయ్య, కోటా నాగేశ్వరావు త్రిపురమళ్ల నాగలక్ష్మి, ఓరుగంటి రాజ్యలక్ష్మి, తోడుపునూరి విజయలక్ష్మి, విజయ, వూరే ఇందిర , కాళంగి లత, బోనాల విజయ, గుండా ఝాన్సీ, గుండా రజిత, శ్రీదేవి, సీత,జయమ్మ జయ, కమలమ్మ, గాయత్రి, శ్రీదేవి,రమా,నాగలక్ష్మి,వంకాయల పద్మావతి, లక్ష్మి,జాన్సీ, పద్మ , ఉమ, రాజాలు అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొన్నారు

# పంచామృత అభిషేకములతో ప్రసన్నాంజనేయుడికి విశేష పూజలు

*హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:*



మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీఆదివరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో మంగళవారం సుప్రభాత సేవ, ఆరాధన తదితర నిత్యపూజలు సంప్రదాయ రీతిలో జరిపారు. అనంతరం క్షేత్రపాలకుడైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకములతో చేశారు. సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్ర నామార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూలదండలతో అలంకరించి నారికేళము, వడమాల, పులిహోర ప్రసాదాలతో నిత్యార్చన నైవేద్యం హారతి కార్యక్రమాలు జరిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసారు. పూజా కార్యక్రమాలల్లో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య గౌడ్ , ధర్మకర్తలు, ఈవో ఎంపీ లక్ష్మణ్ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ఉప్పతల ఉదయశ్రీ, మంచాల శ్రీధర్ కవిత , చెవుగాని రాములు గౌడ్ తిరుపతమ్మ , కొత్త ప్రవీణ్, బెల్లంకొండ శ్రీనివాస్, తండు ప్రసాద్, నరేష్, వీరస్వామి, నిఖిలేశ్వర్, ఉమేష్ చంద్ర, లీలావతి, నాగస్వరూప, కవిత, కళావతి, ప్రవళిక, పద్మ,స్వప్న ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతికి కృషి చేయాలి

*గరిడేపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :*




ఎరువులు, పురుగు మందుల డీలర్లు కేవలం లాభాపేక్ష తోనే కాకుండా రైతుల అభ్యున్నతికి, తద్వారా వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం గడ్డిపల్లిలో శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం లో ఆత్మ సూర్యాపేట, సమేతి మేనేజ్ హైదరాబాద్ వారి సహకారంతో డీలర్స్ కి ఇచ్చే దేశి కోర్సు ను ఆయన ప్రారంభించారు. దేశీ కోర్సు యొక్క ఉపయోగాలను తెలియజేస్తూ తద్వారా రైతుల సమస్యకు తగిన విధంగా సలహాలు సూచనలు ఇవ్వడమే కాకుండా,వ్యవసాయం దాని సంబంధిత రంగాల పై అవగాహన ఉంటుందన్నారు. 48 వారాల పాటు నిర్వహించే దేశి కోర్స్ డీలర్స్ కి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సర్టిఫికెట్ పొందిన డీలర్స్ కి వ్యవసాయ అనుబంధ రంగాలలో ప్రావీణ్యం లభిస్తుందని తెలిపారు. థియరీ తో పాటు,క్షేత్ర అనుభవాన్ని కూడా కలుగ జేస్తూ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులతో శిక్షణ అందించి అవగాహన కలిపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కెవికె ఇంచార్జ్ డి నరేశ్, ఫెసిలిటేటర్ పి.శంకర్ రావు, ఏఓ ప్రియతమ్ కుమార్, శాస్త్రవేత్తలు సిహెచ్ నరేష్,ఏ.కిరణ్,డి నరేష్,డి. ఆదర్శ్,టి.మాధురీ,మరియు దేశి డీలర్స్ 40 మంది పాల్గొన్నారు.

# యశోద వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*



:క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా పట్టణకేంద్రంలోని నిర్మల ఆసుపత్రి లో మంగళవారం యశోద ఆసుపత్రి ప్రత్యేక వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ వైద్య నిపుణులు డా. స్రవంతి, డాఖిమహేష్ లు సుమారు 50మంది కి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలలో భాగంగా 5 మందికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు తేలడంతో వారికీ ఉచితంగా మందులు పంపిణి చేసి వారికీ మనో ధైర్యం కలిగించారు. ఈ సందర్భంగా డా అబ్దుల్ బారి మాట్లాడుతూ.. ప్రతి శుక్రవారం క్యాన్సర్ రోగులకు ఉచిత చికిత్స నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది ఎండీ అంజాద్,వంశీ కుమార్,షఫీ ఉద్దీన్,శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గున్నారు.

# తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

*తుంగతుర్తి, జనవరి 4, ప్రభాతవార్త*



తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ పై నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చింతకుంట్ల వెంకన్న మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సోమవారం మోత్కూర్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశం ఎవరి ప్రయోజనాలు కోసం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రశ్నించారు.52,000 వేల ఓట్ల మెజార్టీతోగెలిపించామని సంకలు గుద్దుకొని చివరికి కాంగ్రెస్ పార్టీనీ నేతలూ ఎటు వైపు తీసుకెళ్లననే ఆలోచన విధానంతో ఈ దొంగ సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందో ప్రజలకు తెలియజేయాలన్నారు.మిమ్మల్ని ఎమ్మెల్యే సామెల్ ఏనాడైనా ఒక్క మాట అయినా అన్నాడా ? చెప్పాలన్నారు.ఈరోజు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నిక కాబడిన శాసనసభ్యులు మందుల సామేల్ నిరంతరం ప్రజల మధ్య తిరుగుతూ నియోజకవర్గ అభివృద్ధికి సుమారు 1300 కోట్లను తీసుకువచ్చి ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేయడమే ఆయన తప్ప అని అన్నారు. ఇప్పటికైనా అవన్నీ బందు పెట్టి అందరం కలిసికట్టుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని కాపాడుకుందామని అన్నారు ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ చింతకుంట్ల బాబు, జిల్లా నాయకులు దాసరి శ్రీను,మండల సీనియర్ నాయకులు కలకోట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు, అందె పరశురాం,చింతకుంట్ల సైదులు,వేణు, జనార్ధన్, శ్రీను, యాదగిరి, ఎల్లయ్య, అశోక్, భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# వరకట్నం వేధింపుకు పాల్పడిన భర్త, అత్తమామలకు జైలు శిక్ష,జరిమానా

*మిర్యాలగూడ,ఫిబ్రవరి 4*

వరకట్నం వేధింపు కేసులో భర్త, అత్తమామలకు 6 నెలల జైలు శిక్ష,ఒకొక్కరికి 15,000 రూపాయలు జరిమానాను విధిస్తూ స్థానిక ఒకటో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బిఎస్ఎన్ సుమభాల మంగళవారం తీర్పునిచ్చారు. మిర్యాలగూడ పట్టణం తాళ్లగడ్డకు చెందిన ఫర్జానా భర్త అత్త మామ వరకట్నం కోసం వేధిస్తున్నారని 2019 లో వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా,అప్పటి ఎస్ఐ కుర్మయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ప్రాసిక్యూషన్ తరఫున ఏపీపీ సుధాకర్ వాదించారు. నేరం రుజువు కావడంతో నిందితులకు జైలు శిక్ష జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెలిబుచ్చింది.


# స్వర్ణగిరి క్షేత్రంలో ఘనంగా రథసప్తమి వేడుకలు

## సప్త వాహనాల పెన్నిధిలో స్వర్ణగిరి క్షేత్ర సన్నిధి

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :*

పట్టణ కేంద్రంలోని తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో మంగళవారం రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా శ్రీ శ్రీ శ్రీ రామానుజ త్రిదండి చిన్న జీయర్ స్వామి మంగళ శ్యాసనాలతో అంగరంగ వైభవంగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు, చైర్మన్ లు మానేపల్లి మురళీకృష్ణ, గోపికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. రథసప్తమి వేడుకలకు విచ్చేస్తున్న భక్తులందరికీ రథసప్తమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిపై జీవరాసులు సుభిక్షంగా మనగలుగుతున్నయంటే అందుకు కారణం సూర్యుడని హిందూ సాంప్రదాయం ప్రకారం సూర్యధనకు ఎంతో విశిష్టత ఉందని ముఖ్యంగా భక్తులు సూర్య జయంతి రోజు ఎక్కువగా పూజిస్తారు. మాఘమాస శుక్లపక్షం సప్తమి తిథి పర్వదినం వస్తుంది. దీన్నే రథసప్తమి అని అంటారని, సూర్య భగవానుడు ఏడు గుర్రాల రథంపై దక్షిణాయనం ముగించి పూర్వోత్తర దిశగా ప్రయాణం సాగిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. అది నేటి నుంచే ప్రారంభమవుతుంది. మాఘ సప్తమి నుంచి రానున్న ఆరు మాసాలు ఉత్తరాయణ పుణ్యకాలంగా పరిగణిస్తారు. 50 ఏళ్ల తర్వాత మూడు గ్రహాల అరుదైన కలయిక. ఈ రాశులకు కనక వర్షం కురవడం కాయమంటారు. సూర్యుడి ఏడు గుర్రాలు ఏడు వారాలకు సంకేతాలుకాగా ఏడు గుర్రాలను వేద చందస్సులు అని అంటారు. గాయత్రి , త్రిష్టుప్ , జగతి , అనుష్టుప్ , పంక్తి , బృహతి , ఉష్ణిక్ అనే ఏడు గుర్రాల రథం ఈ పండుగ యొక్క ప్రత్యేకత అని అన్నారు. మానేపల్లి గోపికృష్ణ మాట్లాడుతూ సూర్యుడు రథానికి ఉన్న ఇరుసు పగలు , రాత్రికి ప్రతీక అని , చక్రాలకున్న ఆరు ఆకులు ఋతువులకు , ధ్వజం ధర్మానికి ప్రతీకలని పురాణాల్లో వ్రాసి ఉందని అందుకే సూర్యుడి జన్మ దినాన్ని ఆయన పేరుతో కాకుండా రథసప్తమి అని పిలుస్తారు. నేటి నుండి ఆదిత్యుని శక్తి భూమికి పుష్కలంగా లభిస్తుంది. సర్వ దేవతామయుడైన ఆదిత్యుని ఆరాధించడం చేత తేజస్సు , ఐశ్వర్యం , ఆరోగ్యం సమృద్ధిగా లభిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. రథసప్తమి మహాతేజం , వ ం స్





ఆధ్యాత్మిక గ్రంధాల ప్రకారం మొత్తం ద్వాదశ ఆదిత్యులు అనగా 12 గురు సూర్యులు అన్నమాట. సంవత్సరంలో ఒక్కో నెలకు ఒక్కో సూర్యుడు ప్రాధాన్యతను వహిస్తాడు. అందులోనివి.. (1) చైత్రమాసంలో వచ్చే సూర్యుడు పేరు దాత, వైశాఖంలో అర్యయుడు, జేష్టం మిత్రుడు, ఆషాడం వరుణుడు, శ్రావణం ఇంద్రుడు, భాద్ర పాదం వివస్వంతుడు, ఆశ్వీయుజం త్వష్ణ, కార్తీకం విష్ణువు, మార్గశిరం అంశుమంతుడు, పుష్యం బాగుడు, మేఘం పూఘుడు, పాల్గుణం పర్జజన్యుడు ఆ నెలలో సూర్యుడి లక్షణాలను బట్టి ఆ పేర్లు వచ్చాయని చెబుతారు. భూమి నుంచి 14.98 కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యుని కిరణాల ప్రయాణ వేగం ఒక నిమిషానికి 3 లక్షల కిలోమీటర్లు.. అవి భూమిని చేరుకోవడానికి పట్టే కాలాన్ని ఎనిమిది నిమిషాలుగా అంచనా కట్టారు ఖగోళ శాస్త్రవేత్తలు. పురాణ కథనం ప్రకారం బాల్యంలో హనుమంతుడు సూర్యుడిని ఎర్రమి తినే పండు అనుకొని తిందామనే ఉద్దేశంతో అక్కడికి ఎగిరి వెళ్ళాడట..అందుకోసం హనుమంతుడు వెళ్లిన దూరాన్ని "యుగ సహస్ర యోజన పరాభాను" అని సూర్యకాంతి 7 వర్ణాల కలయిక అని వైజ్ఞానికులు చెబుతుంటే ఆయన ఏడు గుర్రాలు ఉన్నా రథం మీద లోక సంచారం చేస్తాడని వేద వాఙ్మయం చెబుతుంది. ఏడు గుర్రాలు అనగా గాయత్రి , త్రిష్టుప్ , జగతి , అనుష్టుప్ , పంక్తి , బృహతి , ఉష్ణిక్ వీటి రూపాలు సప్తవరణాలకు సరిపోతాయి. రామ రావణ యుద్ధం సమయంలో రామాయణంలో ఉంది. ఇందులో 30 శ్లోకాలున్నాయి. వీటి స్మరణ వల్ల శారీరక , మానసిక రోగము శోకము వంటి ఇబ్బందులు తొలుగుతాయి. ఈరోజున తల స్నానం చేయమని ధర్మశాస్త్రం చెబుతోంది. సూర్యుడు మకరంలో ఉండగా వచ్చే ఈ దివ్య సప్తమి నాడు సూర్యుని నమస్కరించి స్నానం చేస్తే ఈ జన్మలో చేసిన , గత జన్మలో చేసిన , మనసుతో మాటతో శరీరంతో తెలిసి తెలియక చేసిన సప్తవిధములైన పాపాలను పోగొట్టుకునే శక్తి ఈ రథసప్తమికి ఉంది. ఈ రోజున ముఖ్యంగా తల్లిదండ్రులు లేని వారు వారికి తర్పణం విడుస్తారు. ఈ రోజున ఆకాశంలో నక్షత్ర కూటమి రథం ఆకారంలో ఉంటుందన్నారు.

# అయుర్వేద వైద్యాన్ని అందుబాటులోకి తీసుకరావాలి

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్**

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*

అరోగ్యంపై ఎలాంటి దుష్ప్రభావాలు పడకుండా దోహదపడే పురాతనమైన అయుర్వేద వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలోమంగళవారం బోదిధర్మ బయో ఎంజైమ్ పరిపాలన కార్యాలయాన్ని బోధిధర్మ అయుర్వేద పీఠం డాక్టర్ పండిట్ శ్రీనివాస్‌తో కలిసిప్రారంభించారు. ఈ సందర్భంగా





అయన మాట్లాడుతూ మిర్యాలగూడలో సహజ సిద్దమైన బయో ఎంజైమ్‌ప్లాంట్ ఏర్పాటు చేయడంఅభినందనీయమన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డిలు మాట్లాడుతూ దీర్ఘకాలికప్రయోజనాలతో ఎలాంటి అరోగ్య సమస్యలు తలెత్తకుండా తయారు చేస్తున్న అయుర్వేద మందులతో ఎంత మొండి రోగ్యం నైనా తగ్గించుకోవచ్చున్నారు.మారుతున్న కాలాన్ని బట్టి అయుర్వేద వైద్యం అవశ్యకతను గుర్తించి ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం సహజ సిద్ధమైన అయుర్వేదిక మందులతో క్యాన్సర్ జబ్బులు తగ్గించే ప్రయత్నం చేయడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని క్యాన్సర్ రోగులు బంధుమిత్రులు ఉపయోగించుకోవాలన్నారు.అనంతరం బోధిధర్మ అయుర్వేద పీఠం డాక్టర్ పండింట్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్యాన్సర్ రోగులకు నిరంతరం సేవ చేయడమే లక్ష్యంగా బయో ఎంజైమ్ ద్వారా ఉచితంగా మందులు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ప్రపంచ క్యాన్సర్‌డే సందర్భంగాక్యాన్సర్ రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సెన్సార్ బోర్డు డైరెక్టర్ ఉపేందర్‌గుప్తా, డిసిఎంఎస్ జిల్లామాజీ చైర్మన్ దుర్గండిపూడి నారాయణరెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్, మాజీ జడ్‌పిటిసి అంగోతు లలితహాతిరాం, మాజీ డిసిసిబి డైరెక్టర్ సజ్జల రవీందర్‌రెడ్డి, బిజెపి నాయకులు వనం మదన్‌మోహన్, బయో ఎంజైమ్ పీఠం ఎండి కొండ మాధవి, సుప్రీయ, డాక్టర్‌మునీర్, మాజీ సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి, గడగోజు ఏడుకొండలు, చింతల వెంకటేశ్వర్లు, కీర్తి సంతోష్, రాజ్, బీష్మ తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటీ స్కూల్‌లో యోగా విన్యాసాలు

*చౌటుప్పల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ట్రినిటీ విద్యా సంస్థల్లో రథ సప్తమిని పురస్కరించుకుని మంగళవారం విద్యార్థులు యోగా విన్యాసాలు, సూర్య నమస్కారాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డా॥ఉజ్జిని మంజుల మాట్లాడుతూ పథ సప్తమి పురస్కరించుకుని విద్యార్థుల చేత యోగా విన్యాసాలు, సూర్య నమస్కారాలు చేయించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా, మానసిక ఉల్లాసంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కెవిబి.కృష్ణారావు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అధికారులు పారదర్శకంగా పనిచేయాలి

*కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్*



ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట) అధికారులు పారదర్శకంగా పనిచేసి గుర్తింపు పొందాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు (ఎస్) మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది గర్భిణీలకు అవగాహనపరిచి ప్రభుత్వ దవాఖానాలో ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డి వార్మింగ్ డే మండలంలోని అందరి పిల్లలకు అందే విధంగా చూడాలన్నారు. మందుల స్టాకు వివరాలు డాక్టర్ మోనిక ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. అంగన్వాడి సిబ్బంది గర్భిణీలకు, పిల్లలకు పోషకాహారం వందేళ చర్యలు తీసుకోవాలన్నారు. శ్యామ్యూమ్ పిల్లల వివరాలు రిజిస్టర్లో నమోదు సక్రమంగా లేకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సంఘాలలో డబ్బులు ఎవరు దుర్వినియోగం చేసిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపిఎమ్ మంజులకు తెలిపారు. మండలంలో పంటల వివరాలు, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలవకుండా చూడాలని వ్యవసాయ అధికారి దివ్య ను కలెక్టర్ ఆదేశించారు. రైతు వేదికలు మోలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ కార్యదర్శులకు తెలిపారు .గ్రామాల వారిగా త్రాగునీటి వివరాలు ట్యాంకుల సామర్థ్యం కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారి రవికుమార్ ను అడిగి తెలుసుకున్నారు.ముందుగా దాచారం నర్సరీని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. మొక్కలు నాటడంతోపాటు వాటి సంరక్షణ కూడా బాధ్యతగా చేపట్టాలని, పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ నాయక్, తాసిల్దార్ హరిచంద్ర ప్రసాద్, ఎంపీడీవో, ఎంపీ ఓ రాజేశ్వర్, ఏపీవో ఈశ్వర్, ఏపీఎం మంజుల, వ్యవసాయ అధికారి దివ్య, పంచాయతీ ఇంజనీరింగ్ అధికారి రాహుల్ , డి ఈ గోపి, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.